

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

గురువారం 30 అక్టోబర్ 2025: పేజీలు 13


- ఎడతెరిపిలేని వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం
- ఉప్పొంగిన ఈసీ మూసి పాడైన పంటలు
- జంట జలాశయాల గేట్లు ఎత్తడంతో పోటెత్తిన వర్గం
- ఉస్మాన్ సాగర్ హిమాయత్ సాగర్ 8 గేట్లు ఎత్తివేత
- జలమయంగా మారిన లోతట్టు ప్రాంతాలు
- హిమాయత్ సాగర్‌లో 5వేల క్యూసెక్కుల అవుట్ ఫ్లో
- ఉస్మాన్ సాగర్ 2వేల క్యూసెక్కుల వరద మూసిలోకి విడుదల
- వరధ ఉధృతికి కొట్టుకుపోయిన హిమాయత్ సర్వీసు రోడ్డు
- ఉధృతికి ఉధృతంగా ప్రవహించిన వాగులు వంకలు
- ఉమ్మడి జిల్లాలో అనేక గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు
- తాడు సహాయంతో వాగు దాటిన మిరాయిపల్లి చంద్రయన్ పల్లి రైతులు

# ముంచేసిన మొంథా....!



మొద్దులలో నీట మునిగిన పత్తి పంట

### గడిచిన 24 గంటల్లో నమోదైన వర్షపాతం (మి.మి)

| మండలం | ప్రాంతం | నమోదు |
|---|---|---|
| రంగారెడ్డి జిల్లా.. | | |
| తలకొండపల్లి | వెల్జాల్ | 139.8 |
| కేశంపేట | తొమ్మిదిరేకుల | 85.0 |
| ఆమనగల్లు | ఆమనగల్లు | 61.8 |
| మాడ్గుల | మాడ్గుల | 61.5 |
| కేశంపేట్‌కేట్ | కేశంపేట్ | 61.0 |
| మహేశ్వరం | అమిర్‌పేట్ | 48.0 |
| షాబాద్ | షాబాద్ | 46.5 |
| శంషాబాద్ | పెద్దషాపూర్ | 45.8 |
| వికారాబాద్ జిల్లా.. | | |
| పూడూరు | పెద్దఉమ్మెంతాల్ | 80.8 |
| పూడూరు | మన్నేగూడ | 79.5 |
| వికారాబాద్ | మర్పల్లి | 66.3 |
| పరిగి | రాపోల్ | 66.0 |
| కుల్చచర్ల | ముజాహిద్‌పూర్ | 59.0 |
| దారూర్ | దారూర్ | 57.0 |
| మేడ్చల్ జిల్లా.. | | |
| కూకట్‌పల్లి | సీబీసీఐడీ కాలనీ | 34.0 |
| కూకట్‌పల్లి | బస్తీదవఖాన | 30.3 |

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29):** మొంథా తుపాను ప్రభావంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మిగతా 2లో



కుల్కచర్లలో వర్షం దాటికి నెలకొరిగిన వరి చేను

# దంచి కొట్టింది

- మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం
- అకాల వర్షాలతో అన్నదాత ఆగామాగం
- భారీ వర్షాలకు నీట మునిగిన పత్తి మొక్కజొన్న వరి పంటలు
- పంట చేతికి వచ్చిన సమయంలో వర్షం కురవడంతో లబోదిబో మంటున్న రైతన్నలు
- ప్రభుత్వమే తమన ఆదుకోవాలని వేడుకుంటున్న రైతన్నలు
- పాఠశాలలకు సెలవు ప్రకటించడంలో ఆలస్యం తీవ్ర ఇబ్బందులు పడ్డ విద్యార్థులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 29):** మొంథా తుఫాన్ ప్రభావంతో వికారాబాద్ జిల్లాలో మంగళ వారం నుంచి వర్షం ఎడతెరపి లేకుండా కురుస్తుంది. జిల్లా కేంద్రంతో పాటు ధారూర్, కోట్‌పల్లి, బంటారం, మర్పల్లి, మొమిన్‌పేట్, నవాబుపేట్, తాండూరు, బషీరాబాద్, పెద్దేముల్,యాలాల,కొడంగల్, బొంరాస్‌పేట్,దుద్యాల, దౌల్తాబాద్,పరిగి, దోమ,కుల్కచర్ల,పూడూరు,చౌడపూర్ మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాల్లో వర్షం ఎడతెరపి లేకుండా కురిసింది.ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.చాలా వరకు ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు.ఎడతెరపి లేకుండా వర్షాల నేపథ్యంలో జిల్లాలోని అన్ని వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులను ఎట్టి పరిస్థితుల్లో దాటే మిగతా 3లో

# ఆడపిల్లల కుటుంబాలకు ఆసరా కళ్యాణలక్ష్మీ

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29):** నిరుపేద అడపిల్లల కుటుంబాలకు కళ్యాణల క్ష్మీ పథకం ఆసరాగా నిలుస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండలంలోని గ్రామాల కళ్యాణలక్ష్మీ లబ్దిదా రులకు షాద్‌నగర్ పట్టణంలో బుధవారం ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్రం లో నిరుపేద కుటుంబాల ఆడపిల్లల పెళ్లిళ్లకు ప్రభుత్వం కళ్యాణలక్ష్మీ మిగతా 3లో



కళ్యాణలక్ష్మీ లబ్దిదారులకు చెక్కులను పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి




సూర్య
2
గురువారం
30 అక్టోబర్

# బుగ్గజాతర పార్కింగ్ వేలం



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29) :
వచ్చే నెల 5 నుండి ప్రారంభం కానున్న బుగ్గ జాతర సందర్భంగా బుధవారం మండలంలోని ఆరుట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో పార్కింగ్ ఏర్పాటుకు వేలం నిర్వహించారు. వాహనాల పార్కింగ్ ఏర్పాటుకు రూ. 2, 5850 లక్షలకు ఆరుట్ల గ్రామానికి చెందిన గుడిమల్ల గిరిప్రసాద్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, ఎంపీవో ఉమారాణి, బుగ్గ టెంపుల్ ఈవో శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్దన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మెన్ అనంగళ్ల యాదయ్య, సభ్యులు వెంకటేష్, రమణారెడ్డి, సురేష్, రమేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను కలవర పెడుతున్న వర్షాలు



- కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న మరో అల్పపీడనం
- వద్దంటే.. దంచి కొడుతున్న వానలు
- చాపల పరుచుకుంటున్న వరి చేలు
- ఆవిరవుతున్న అన్నదాత ఆశలు

మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29) : అకాల వర్షాలు రైతులను కలవర పెడుతున్నాయి. తీరా వరి పంటలు చేతికొచ్చే సమయంలో వర్షాలు కురవడంతో రైతులు నష్టపోతున్నారు. ఈ వానాకాలంలో సాగు చేసిన వరి పంటలు కోత దశకు వచ్చాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. భారీ వర్షాలు కురిస్తే వరి చేలు నేల వాలిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాల్లో వరి చేలు ఎత్తు పెరిగి నేల వాలి పడిపోయినట్లు రైతులు తెలుపుతున్నారు. ప్రతి ఏటా గాలి వానలు రైతాంగానికి శాపంగా మారుతున్నాయి. నేలవాలిన వరి చేలు కోయలేని పరిస్థితి ఎదురౌతుంది. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సాగుచేసిన వరి, పత్తి చేలు అకాల వర్షానికి నేల వాలడంతో అన్నదాత ఆశలు ఆవిరవుతున్నాయి. మండలంలోని ఆరుట్ల, బోడకొండ, బండలేమూర్, చెన్నారెడ్డి గూడ తదితర గ్రామాల పరిధిలో సుమారు 90 ఎకరాలకు పైగా వరి, పత్తి, కూరగాయల పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక సమాచారం, చేతికొచ్చిన పంటలు అకాల వర్షాలకు దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పెట్టుబడులు కూడా వెళ్లే పరిస్థితి లేదని కొందరు రైతులు వాపోతున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టపోయిన రైతులను గుర్తించి ఆదుకోవాలని కోరుతున్నారు.



## మూడు ఎకరాల వరి పంట నేల వాలింది.

మూడు ఎకరాలు కౌలుకు తీసుకొని వరి సాగు చేశా, సుమారు 80 వేల పెట్టుబడి పెట్టాను. చేతికొచ్చిన వరి పంట మొత్తం నేల వాలింది. పెట్టుబడి కూడా వెళ్లడం కష్టంగా ఉంది.
– కసరమోని బాలయ్య, రైతు, నోముల

## వరద నీటిని తొలగించాలి



రైతులు ఆందోళన చెందొద్దు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వరి చేలల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి. పంట పొలాల్లో పీలికలు తీసుకొని నీరు బయటకి వెళ్లేలా జాగ్రత్తలు తీసుకోవాలి. నేల వాలిన వరి పిలకలను కట్టలు కట్టుకోవాలి.
– జి. వెంకటేష్ , మండల వ్యవసాయ అధికారి, మంచాల

# ముంచేసిన మొంథా...

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29 ) : మొంథా తుపాను ప్రభావంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. వర్షాల కారణంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. ఉదయం నుంచి ఇవ్వాల్సిన సెలవును మధ్యాహ్నం ప్రకటించారు. వర్షం కారణంగా విద్యార్థులు ఎక్కువశాతం పాఠశాలకు హాజరు కాలేకపోయారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఈసీ, మూసీ నధులు ఉప్పొంగాయి. గడిచిన 24 గంటల్లో కురిసిన భారీ వర్షానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండలం వెల్జాల్ ప్రాంతంలో అత్యధిక 139.8 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల, కేశంపేట్, మహేశ్వరం మండలాల్లో భారీ వర్షం కురిసింది. వరద ఉధృతితో జంట జలాశయాల గేట్లు ఎత్తివేశారు. ఉస్మాన్‌సాగర్ పది గేట్లు ఎత్తి మూసీలోకి 2,630 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. జంట జలాశయాల్లోకి వరద పెరగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. గండిపేట 8 గేట్లు ఎత్తడంతో లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. హిమాయత్‌సగార్‌లోకి 5 వేల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో కొనసాగింది. మొంథా తుపాన్ ప్రభావంతో మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి హిమాయత్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు ఎగ్జిట్ 17 వద్ద ప్రవాహ ఉధృతికి రోడ్డు కొట్టుకుపోయింది. ట్రాఫిక్ పోలీసులు అక్కడ నుంచి వెళ్లకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేసి దారి మళ్లించారు. చేవెళ్ల మండలం దేవరంపల్లి వాగు, షాబాద్ మండలం తాళ్లపల్లి వాగు, శంకర్‌పల్లి మండలంలోని పతేపూర్ వాగు ఉధృతంగా ప్రవహించాయి. కొందుర్గు–నవాబుపేట వెంకిర్యాల వాగు ప్రవాహం అధికం కావడంతో ఆ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆమనగల్లు, కడ్తాల్ మండలాల్లో తుపాన్ ప్రభావంతో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు కురిసిన వర్షానికి ఆమనగల్లు సురసముద్రం చెరువు, కత్వ వాగు అలుగులు పారుతున్నాయి. చరికొండ గౌరమ్మ, శెట్టిపల్లి చెరువులోకి భారీగా నీరు చేరడంతో పత్తి, వరి పంటలు దెబ్బతిన్నాయి. మాడ్గుల మండలం తంగల్లపల్లి వెంకిరాల మధ్యలో ఉన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఉమ్మెంతాల–లాలపేట్ మధ్యలో, జిల్లేడు చౌదరిగూడలో లచ్చంపేట, తుమ్మల పల్లి వాగు ఉధృతంగా ప్రవహించాయి. సుద్దపల్లి, అందుగల, అన్నెబోయిన్‌పల్లి, నర్సంపల్లి–గిరికొత్తపల్లి మధ్యన మూడు వాగులు ఉధృతంగా ప్రవహించాయి. దీంతో ఈ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. విటాయపల్లి గ్రామానికి వెళ్లేందుకు రైతులు ఎంతో ఇబ్బందులు పడ్డారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుల వద్ద పోలీసులు భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. రైతులు వాగు దాటకుండా చర్యలు తీసుకున్నారు.



తుపాన్ కారణంగా స్కూల్‌కు సెలవు, ఇంటి బాట పడుతున్న విద్యార్థినులు



చేవెళ్ల మండలంలో ఉప్పొంగుతున్న దేవరాంపల్లి వాగు



ఆమనగల్లు మండలంలో అలుగు పారుతున్న సురసముద్రం చెరువు



శంకర్‌పల్లిలో కురుస్తున్న వర్షం

దెబ్బతిన్న పంటలు.. నష్టపోయిన రైతులు

రెండు రోజులుగా ఎడతెరపివ్వని వర్షంతో ఉమ్మడి జిల్లాలో వరి, పత్తి, కూరగాయ పంటలు దెబ్బతిన్నాయి. ఈదురు గాలుల బీభత్సవానికి వరి పంట నేలవాలింది. రంగారెడ్డి జిల్లాలో ఈ సారి 4,12,485 ఎకరాల విస్తీర్ణంలో అన్ని పంటలను సాగు చేశారు. అందులో అత్యధికంగా పత్తి 1,80,544 ఎకరాల్లో సాగు చేయగా తర్వాత స్థానంలో వరి పంట 1,47,106 ఎకరాల్లో సాగు చేశారు. ప్రస్తుతం వరి, పత్తి, మొక్కజొన్న పంటలు కోత దశలో ఉన్నాయి. ఎడతెరిపి లేని వర్షానికి పంటలు దెబ్బతిన్నాయి. పత్తి పంటలోకి నీరు చేరడంతో పత్తి రంగు మారుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి పంట నేల వాలడంతో లబోదిబోమంటున్నారు. కూరగాయ పంటలు టమాట, మెంతం, పాలకూర వంటి ఆకూర పంటలు వర్షం దెబ్బతిన్నాయి. భారీగా పంటలు నీట మునిగి పాడైనా ఇప్పటి వరకు వ్యవసాయ అధికారులు కానీ.. ఉద్యానశాఖ అధికారుల కానీ గ్రామాలను సందర్శించిన దాఖలాలు కనిపించడం లేవు. అధికారులు స్పందించి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## కవితక్క "జనం బాట" కార్యక్రమం ఘనవిజయం

### తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29) తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తలపెట్టిన " జనం బాట" కార్యక్రమం ఘన విజయం సాధించిందనిరంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షుడు,రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తెలిపారు.బుధవారం ఒక ప్రకటనలో పాండురంగారెడ్డి మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో రాష్ట్రంలోని ప్రాజెక్టు పనులపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. తెలంగాణ జాగృతి జనం బాటలో కవితక్క, ముంపు గ్రామాల్లో ప్రజల పరిస్థితిని తెలుసుకుంటూ, నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని, ముంపు గ్రామాల్లో పునరావాస పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, గత రెండు సంవత్సరాలుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ప్రెస్ మీట్‌లు, సోషల్ మీడియా విమర్శలతోనే సరిపెట్టుకున్నాయి తప్ప ప్రజల మధ్యకు వెళ్లి వారి బాధలను తెలుసుకున్న సందర్భాలు చాలా తక్కువని ఆయన అన్నారు. జాగృతి అధ్యక్షురాలు నీళ్లు, నియామకాలు, నిధులు, అమరవీరులు, సామాజిక తెలంగాణ అంశాలపై ప్రజల్లోకి వెళ్లి మాట్లాడడంతో ప్రతిపక్ష పార్టీలు కలవరపడుతున్నాయి అని పాండురంగా రెడ్డి అన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎల్ హెచ్ పిఎస్ జాతీయ ఉపాధ్యక్షుడి ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 29): మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చౌటకుంటతాండకు చెందిన నేనావత్ దేశ్యనాయక్ (50) గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న చెట్లగుట్టతాండకు చెందిన లంబాడహక్కుల పోరాటసమితి జాతీయ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నేత నేనావత్ బాలునాయక్ దేశ్యనాయక్ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ మృతుడి కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి తక్షణ సహాయంగా బాలునాయక్ 3వేల రూపాయలను సమకూర్చగా స్థానిక నాయకులు మృతుడి భార్య శోభకు అందజేశారు. దేశ్యనాయక్ కుటుంబీకులను పరామర్శించినవారిలో స్థానిక నాయకులు సురేష్, కుభ్యనాయక్, నరేష్, నేనావత్ దస్రునాయక్ , రాజునాయక్ , శ్రీను, సాయిమహేష్ , తాండావాసులు తదితరులు ఉన్నారు.

## మనస్థాపంతో యువకుడు బలవన్మరణం



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29) : మనస్థాపంతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆగపల్లి గ్రామంలోబుధవారం చోటు చేసుకుంది. సీఐ మధు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఆరుట్ల గ్రామానికి చెందిన మంకు నాగరాజు (24) , అదే గ్రామానికి చెందిన పంబాల నందిని (19) ఇద్దరు ప్రేమించుకున్నారు. ఈ నెల 27న సోమవారం ఇద్దరి మధ్య గొడవ జరగడంతో నందిని తన ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది, దీంతో నందిని కుటుంబ సభ్యులు, బంధువులు తమకు న్యాయం చేయాలని కోరుతూ.. మంగళవారం పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. గ్రామస్థుల సమక్షంలో న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. దీంతో మనస్థాపం చెందిన మంకు నాగరాజు బుధవారం ఉదయం ఆగపల్లి గ్రామ సమీపంలో ఓ చెట్టుకు ఉరి వేసుకొని కనిపించాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా వారు సంఘటనా స్థలానికి చేరుకొని, మృతదేహన్ని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# దంచి కొట్టింది...!



.పూడూరు మడల్ స్కూల్ వద్ద వర్షంలో తడుస్తూ ఇంటికి వెళ్లేందుకు వేచి ఉన్న విద్యార్థులు.

మొదటిపేజీ తరువాయి... ప్రయత్నం చేయొద్దని అధికారులు సూచించారు.పలు రైల్వే బ్రిడ్జిల వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకల కు అంతరాయం ఏర్పాడింది.కోట్‌పల్లి వాగు అలుగు పొంగి ప్రవహిస్తుండటంతో ధారూర్- నాగసముంద ర్ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. తాండూరు మండలం వీర్‌శెట్టిపల్లి వాగు వద్ద ఓ వ్యక్తి వరద ఉధృతిలో కొట్టుకు పోతుండగా గమనించి యువకులు ఆ వ్యక్తికి కాపాడారు.అకాల వర్షాల నేపథ్యంలో జిల్లాలో పత్తి,మొక్కజోన్న,వరి తదితర పంటలు నీట మునిగాయి.పంటలు చేతికి వచ్చిన సమయంలో వర్షం కురవడంతో పంటలు దెబ్బతినడంతో అన్నధాతలు ఆగమాగమవతున్నారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకుంటున్నారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో పత్తి,మొక్క జోన్న రైతులు నష్టపోయారు.ప్రభుత్వమే



బషీరాబాద్‌లో నీట మునిగిన పత్తి పంట.

రైతులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పాఠశాలలకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సెలవు ప్రకటించారు.సెలవు ప్రకటన ఆలస్యంగా ఇవ్వడంతో అప్పటికే పాఠశాలలకు చేరుకున్న విద్యార్థులు వర్షంలోనే తడస్తూ తమ ఇళ్లకు చేరుకున్నారు.విధ్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి,మనోహర్‌రెడ్డి, యాదయ్య, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎస్పీ నారాయణ రెడ్డిలు కోరుతున్నారు.

## ఆడపిల్లల కుటుంబాలకు ఆసరా కళ్యాణలక్ష్మీ

మొదటిపేజీ తరువాయి...

ఫథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. నిరుపేద కుటుంబాల తల్లిదండ్రులు తమ ఆడపిల్లలను బాగా చదివించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. పురుషులతో సమానంగా మహిళలు రాణించినప్పుడే సమాజం బాగుపడుతుందన్నారు. మండలంలోని 21 మంది లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంంలో తాసీల్దార్ రాజేందర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ వీరేష్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు భాస్కర్‌గౌడ్, కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలప్రచారంలో

## తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

- ఇంటింటికి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బుయ్యని
- కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ ఉంది
- ఎమ్మెల్యే బుయ్యని



**తాండూరు,మేజర్ న్యూస్(అక్టోబర్ 29):** హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి బుధవారం నాడు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరులతో కలిసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జోరుగా ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం చేపట్టారు. జూబ్లీహిల్స్ సెగ్మెంట్‌లోని యాదగిరి నగర్‌లో గల బూత్ నెంబర్ 141నుండి 145బూత్ వరకు ప్రచారాన్ని సాగించారు. ఎమ్మెల్యే ప్రజలతో ముఖముఖిగా మాట్లాడారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ ఉన్నదని ఎమ్మెల్యే బుయ్యని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించి హైదరాబాద్ అభివృద్ధికి బలం చేకూర్చాలి అని అన్నారు. హైదరాబాద్ నగరం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుంది అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాండూరు నియోజకవర్గం పార్టీ శ్రేణులతో పాటు జూబ్లీహిల్స్ ప్రాంతానికి చెందిన నేతలు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

- ఏదైనా అత్యవసరం ఉంటే 100 కు డయల్ చేయండి
- జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29):భారీ వర్షాల నేపథ్యం లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి స్పష్టం చేశారు.జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు మరియు వాటి కారణంగా ఏర్పడిన వరద నీటి ప్రవాహ పరిస్థితిని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి బుధవారం క్షుణ్ణంగా సమీక్షించారు. రాబోయే రోజుల్లో కూడా మరింతగా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, జిల్లా ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి మాట్లాడు తూ...., పోలీస్ అధికారులు వెంటనే తమతమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వాగులు, కుంటలు, చెరువులలోని వరద నీటి ప్రవాహంపై నిరంతరం దృష్టి పెట్టాలని ఆదేశించారు. మరింత పటిష్టంగా బందోబస్త్ నిర్వహించాలని, ముందస్తు జాగ్రత్త చర్యలను పటిష్టం చేయాలని సూచించారు. ముఖ్యంగా, రాకపోకలకు ఆటంకం కలిగించేలా పొంగిపొర్లుతున్న వాగులు మరియు నాళాల దగ్గర రోడ్డులను బ్లాక్ చేయాలని ఆదేశించారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులు మరియు గ్రామాల పెద్దలతో కలసి సమన్వయంతో పని చేయాలని కోరారు. బందోబస్త్ విధులలో పాల్గొనే సిబ్బంది మరియు అధికారులు తప్పకుండా రెయిన్ కోట్లను వినియోగించి, తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదే విధంగా ప్రజలు ఎవ్వరూ కూడా నీటి ప్రవాహం వేగంగా వెళ్తున్న వాగులను, కాలువలను, రోడ్డులను దాటే ప్రయత్నం చేయవద్దని తెలిపారు. సంయమనం పాటించి, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలన్నారు. పాతబడిన ఇండ్లు మరియు శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవ్వరూ కూడా ఉండవద్దు అని ఆయన పేర్కొన్నారు.ప్రమాదాలు జరగకుండా తక్షణమే సురక్షిత ప్రదేశాలకు తరలి వెళ్లాలన్నారు.వర్షాకాలానికి సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఎవరికైనా ఏదైనా అత్యవసరం ఉండి, పోలీస్ సహాయం అవసరమైతే, వెంటనే ఆయా పోలీస్ స్టేషన్స్ అధికారులకు గాని, డైల్ 100 కి గాని, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670056 కు గాని కాల్ చేయాలని ఆయన తెలిపారు.ప్రజలందరూ సహకరించి, సురక్షితంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రజల ప్రాణాలతో ఆట

- కీసరలో చట్టవిరుద్ధ వైద్యం బహిర్గతం!
- మూడు క్లినిక్‌లపై ఆరోగ్యశాఖ చర్యలు
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
- డిఎం అండ్ హెచ్వో డాక్టర్ సీ.ఉమా గౌరి




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(అక్టోబర్ 29):** మేడ్చల్ జిల్లాలోని కీసర మండల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. ఫిర్యాదుల మేరకు గుర్తించిన మూడు అక్రమ వైద్య కేంద్రాలను అధికారులు సీజ్ చేసి, బాధ్యులపై పోలీసు కేసులు నమోదు చేశారు. ప్రథమ చికిత్సాలయం పేరుతో వైద్య సేవల ముసుగులో చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదులపై ఇటీవల మెడికల్ కౌన్సిల్ అధికారులు తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో ఎక్సరే యంత్రాలు, ఆపరేషన్ థియేటర్లు, ఫార్మసీ ఏర్పాట్లు చేసి అబార్షన్ నుండి చిన్నచిన్న శస్త్రచికిత్సల వరకు నిర్వహిస్తున్నట్లు బయటపడింది.

దీంతో కీసర మండల పరిధిలోని సుజాత, భాస్కర ప్రథమ చికిత్స ఆసుపత్రులు, అలాగే అహ్మద్‌గూడలోని కృష్ణారెడ్డి ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లను అధికారులు సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు అందించిన బాధ్యులపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ సి. ఉమా గౌరి మాట్లాడుతూ, "అర్హతలేని వ్యక్తులు నకిలీ క్లినిక్‌ల పేరుతో వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం అసహ్యం. ఎవరికీ మినహాయింపు లేదు. కీసర మండల పరిధిలో చట్టవిరుద్ధంగా నడుస్తున్న కేంద్రాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకున్నాం. ప్రజలు కూడా ఇలాంటి నకిలీ వైద్యులను నమ్మకూడదు. అనుమానం కలిగితే వెంటనే జిల్లా వైద్యశాఖకు సమాచారం ఇవ్వాలి" అని హెచ్చరించారు. అలాగే పేట్ బషీరాబాద్ ప్రాంతంలో కూడా రెండు నకిలీ క్లినిక్‌లను గుర్తించి చర్యలు తీసుకున్నట్లు డాక్టర్ ఉమా గౌరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో డాక్టర్ వినోద్ వారి బృందం అక్షయ్,పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల పరిసరాలను శుభ్రం చేయించిన ఎంఈఓ అంజయ్య...

**మర్పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29):** జిల్లా విద్యాధికారి(డీ ఈ వో) రేణుకా దేవి ఆదేశానుసారం మర్పల్లి మండలం విద్యాధికారి అంజయ్య మండల పరిధిలోని రాంపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలను శుభ్రం చేయించారు. అదే విధంగా పాఠశాల భవనానికి వెంటనే వైట్ వాష్ వేయించడం జరుగుతుందని ఎంఈఓ అంజయ్య తెలిపారు.





# నిరుపేద అమ్మాయి పెళ్లికి వంట సరుకుల పంపిణీ

కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29): కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామానికి నిరుపేద అమ్మాయి పెళ్లికి కాంగ్రెస్ నాయకుడు బీస కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వంట సరుకులను అందజేశారు. గ్రామానికి చెందిన నిరుపేదైన లక్ష్మీబాయి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న నాయకులు కుటుంబానికి చేయూతనివ్వాలన్న ఆలోచనతో పెళ్లికి 11 వేల రూపాయల వంట సరుకులను అందజేశారు. వంట సరుకులను అందజేసిన కాంగ్రెస్ నాయకులకు లక్ష్మీబాయి కుటంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భీమయ్య, గుత్తి శేఖర్, చంద్రయ్య, వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, నిరంజన్, శంభుల శేఖర్, నర్సింలు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎడతెరిపిలేని వర్షాలకు పత్తిపంట ఆగమాగం..!

- చేతికొచ్చిన పత్తిపంట చేనుపైనే తడిసి, నల్లబడడంతో కన్నీటిపర్యతంమవుతున్న పత్తిరైతులు
- ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాలతో ఇండ్లకే పరిమితమైన కూలీలు
- వర్షాలతో నష్టపోయిన పత్తిరైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వివిధ పార్టీల నాయకుల వినతి



వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో పత్తిచేన్లో నిలిచిన నీరు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29): సాగునీటి వనరులు లేక మెట్టపంటలపైనే ఆధారపడి వ్యవసాయం చేసే మాడ్గుల మండల రైతులను గత వారం రోజులుగా ఎడతెరిపిలేకుండ కురుస్తున్న వర్షాలు తీవ్రంగా కృంగదీస్తున్నవి. ప్రధానంగా లక్షల రూపాయల అప్పులుచేసి సాగుచేసిన పత్తిపంటలు తీరా పంట చేతికొచ్చే సమయానికి తుఫాన్ వర్షం కూపంలో రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. పంటల సాగుకు తెచ్చిన అప్పుల భయంతో పాటు ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంట తమ కళ్ళముందే తడిసి ముద్దవుతుండడంతో పత్తిరైతుల కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయి. మాడ్గుల మండలంలో ప్రతియేటా వాణిజ్య పంట అయిన పత్తిని ఇక్కడి రైతులు ఎక్కువమోతాదులో సాగుచేస్తుండగా తిండిగింజల కొరకు అక్కడక్కడా వరితో పాటు మిర్చి, ఇతర పంటలు సాగుచేస్తారు.కాగా ముంథా తుఫాన్ ప్రభావంతో మాడ్గులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో చేనులోనే నీరునిలిచి, చేనుపైనే పత్తి తడిసి నల్లబడు తుండడంతో ఎటు పాలు పోక పత్తిరైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం కనికరించి తేమశాతంతో నిమిత్తం లేకుండ సిసిఐ ద్వారా తడిసి, నల్లబడ్డ పత్తిని కొనుగోలు చేసి మద్దతుధర చెల్లిస్తేగాని పత్తిరైతుల కుటుంబాలకు న్యాయం జరుగదని స్థానికులు అభిప్రా యపడుతున్నారు.



చేతికొచ్చే దశలో వర్షాలకు చేనుపైనే తడిసి ముద్దవుతున్న పత్తిపంట

### పత్తిరైతులను ఆదుకునేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

**కొప్పుల శివరాజ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు – ఇర్విన్**



లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి సాగుచేసిన పత్తిపంట తీరా చేతికొచ్చే సమయంలో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాలతో పత్తిరైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. అనేక ఒడిదుడుకుల మధ్య పత్తిని సాగుచేసి రక్షించుకున్న రైతులను గతంలో ఎన్నడులేని విధంగా ఈ యేడాది వర్షాలు తీవ్ర ఆందోళనకు గురిచేసిన తరుణంలో తేమశాతంతో నిమిత్తం లేకుండ తడిసిన పత్తిని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి వర్షాలకు నష్టపోయిన పత్తిరైతులను ఆదుకోవాలి.

### వర్షాలతో నష్టపోయిన పత్తిరైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**గౌని మల్లేష్‌గౌడ్, బిజెపి ఓబిసిమోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు**

మాడ్గుల మండలంలో అత్యధికంగా పత్తి పంటను సాగుచేసిన రైతులు గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాలతో తీవ్రంగా నష్టపోయారు. మాడ్గుల తో పాటు మండలంలోని చాల గ్రామాలలో పత్తిచేన్లలో వర్షంనీరు నిలిచి చేను ఎర్రబడడంతో పాటు తీయడానికి సిద్ధంగా వున్న పత్తి తడిసి నల్లబడుతున్నది. రైతులు లక్షల రూపాయల అప్పులు చేసి సాగుచేసి తీరా పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు పత్తిరైతులను ఆందోళనకు గురిచేస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వర్షాలకు నష్టపోయిన పత్తిరైతుకు ఎకరాకు 30వేల పరిహారం అందించి ఆదుకోవాలి.

### వర్షాలకు తడిసిన పత్తిని ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలి

**గొర్రె రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ – కలకొండ**



మాడ్గుల మండలంలో పత్తిపంట సాగుచేసిన అన్నదాతలను ఈ యేడాది ముంథా తుఫాన్ నిండా ముంచేసింది. వర్షాలతో పూర్తిగా తడిసి, చేనుపైనే పత్తినల్లబడి ఆందోళనకు గురవుతున్న పత్తిరైతులకు జరిగిన నష్టాన్ని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలి. వర్షాలకు తడిసిన పత్తిని ప్రభుత్వం సిసిఐ ద్వారా కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలి. ఈ విషయాన్ని మండల కాంగ్రెస్ అధిష్టానం ద్వారా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

- బీఆర్‌ఎస్‌వీ నియోజకవర్గం నాయకుడు పొన్న ప్రశాంత్
- ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చే యాలని కలెక్టరేట్ ముట్టడి



కందుకూరు,మేజర్ న్యూస్ (అక్టోబర్ 29): విద్యార్థుల ఫీజురీయంబర్స్ మెంట్ చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని బీఆర్ఎస్‌వీ మహేశ్వరం నియోజకవర్గం నాయకుడు పొన్న ప్రశాంత్ విమర్శించారు. ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు పిలుపు మేరకు మహేశ్వరం,ఎల్‌బి నగర్, ఇబ్రాహింపట్నం నియోజకవర్గాల విద్యార్థి నాయకులు బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈసందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ… తెలం గాణ ప్రభుత్వం నీచమైన పాలనకు విద్యార్థుల భవిష్యత్ ఇబ్బందిగా మారిందని మండిపడ్డారు. పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో ఆందోళలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. వినతిపత్రం ఇవ్వడానికి కలెక్టరేట్‌కు వెళ్తే అక్కడ ఒక్క అధికారి లేకపోవడం తెలంగాణ ప్రభుత్వం పనితీరు హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యావ్యవస్థను నాశనం చేసిందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వి కార్యదర్శి షేర్ రామన్, పల్స కిరణ్ గౌడ్,గణేష్, సాయితేజ, చింటూ,ఎరుకల సన్నిగౌడ్,పవన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి, ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29): కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామానికి చెందిన పలువురు బిజెపి, బిఆర్ఎస్ నాయకులు బుధవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు మండల కాంగ్రెస్ నాయకుతో కలిసి హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో వారు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలను కలిసి కాంగ్రెస్‌లో చేరగా పార్టీలో చేరినవారికి మంత్రి, ఎమ్మెల్యే కాంగ్రెస్ కాండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించినట్లు వివరించారు. కాంగ్రెస్‌లో చేరినవారిలో రావిచేడ్ బిజెపి, బిఆర్ఎస్ నాయకులు జగన్‌చారి, విక్రమ్‌చారి, వినోద్‌చారి, బ్రహ్మచారి, సునీల్, ఉపేందర్ జీ, రాకేష్ రెడ్డి, శివాజీ, ముజీబ్, గౌసొద్దీన్, మహేష్, శ్రీను, బూరెల ప్రవీణ్, మార్చ రాజు, నరేష్, ముఖేందర్ చారి, దేవేందర్, మర్చి రాజు, చింతకింద దేవేందర్, మర్చి రాజు, చింతకింద దేవేందర్, శివకర్ర కుమారి, శివారెడ్డి చంద్రయ్య తదితరులు ఉన్నట్లు స్థానిక నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు.

# పేదల సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి

**– చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29): పేదల సంక్షేమం, అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో 70మంది లబ్ధిదారులకు రూ. 74లక్షల8వేల54 కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షిష్టంగా ఉన్న సంక్షేమాభివృద్ధి పథకాలను నిరంతర ప్రక్రియగా కొనసాగించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు, గృహాలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రేషన్ లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ తదితర పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు పలికి గెలిపించాలని ఆయన కోరారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డికి మరింత బలం చేకూరుతుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎ.మధుసూదన్‌రెడ్డి, సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ ఎస్. బల్వంత్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మాలతికృష్ణారెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ డైరెక్టర్ గౌండ్ల యాదయ్య, సర్పంచులు మధుసూదన్‌గుప్తా, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, పాండు, పి.ప్రభాకర్, నాయకులు బ్యాగరి విజయ్ ఉన్నారు.



# పత్తి రైతు పాడు పాడూ...

- భారీ వర్షాలకు పాడవతున్న పత్తి పంటలు
- మురిగి పోతున్న పత్తి కాయలు
- నలిగి పోతున్న కర్షకులు
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వినతి



వర్షాలకు నాని గింజలు తేలిన పత్తి



పెద్దేముల్ మండలంలో భారీ వర్షాలకు తడిసి పాడైన పత్తి పంటలు



తడిసి పత్తి పంటను చూయిస్తున్న రైతు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 29):** రైతన్నకు ఏటా కష్టాలు తప్పడం లేదు.కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి పంటలపై రైతులు ఆశలు వదులుకుంటున్నారు.చేతికి వచ్చిన పత్తి కాయలు మురిగి పోవడం ... చేతికి వచ్చిన పత్తి నాని పోవడంతో కర్షకులు తీవ్ర మనోవేధనకు గురవుతున్నారు. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో 80 శాతం రైతులు పత్తి పంటలపై పెట్టుకున్న ఆశలు నిరాశలవుతున్నాయి.ఈ ఏడాది మంచి దిగుబడి వస్తుందని సంబర పడ్డారు.పంటలు చేతికి వచ్చె సమయంలో భారీ వర్షాలు కురియడం ,పత్తి కాయలు, పంటలు మురిగి పోవడం ,ఉన్న పూతలు రాలడంతో రైతన్నలు ఏమి చేయాలన్న ఆలోచనలో పడ్డారు.కనీసం పెట్టిన పెట్టుబడులు వస్తే పుణ్యం ఉంటుందని దేవతలను, భూ తల్లిని వేడుకుంటున్నారు.

వికారాబాద్ జిల్లాలోని పెద్దేముల్, బంటారం, కోటపల్లి, మర్పల్లి, యాలాల ,బషీరాబాద్, తాండూరుతో పాటు పలు మండలాలల్లో పత్తి సాగు ఘణనీయంగా పెరిగింది.పెద్దేముల్ మండలంలోని నాగులపల్లి, పెద్దేముల్, మారేపల్లి, జనగాం, ఇందూరు, గోపాల్‌పూర్, రుద్రారం, నర్సపూర్, ఆత్కూర్, ఎర్రగోడుతండాతో పాటు పలు గ్రామాలల్లో రైతులు సుమారు 10వేల ఎకరాలకు పైగ పత్తి పంటను సాగుచేశారు.విత్తనాలు నాటిన సమయంలో సరైన వర్షాలు లేక, పంటలు ఎదిగే సమయంలో ఎడతెరపు లేకుండా భారీ వర్షాలు కురియడంతో లోతట్టు భూములల్లో సుమారు 90 శాతం పంటలు నీటిలో మునిగి పాడయ్యాయి.అయిన ప్రభుత్వం నుండి ఇంత వరకు ఒక్క రుపాయి సహకారం రాలేదు. ఉన్న పంటలైన దక్కుతాయనుకుంటే ఎడ తెరపు లేకుండా భారీ వర్షాలు కురియడంతో చేతికి వచ్చిన పంటలు పాడవుతున్నాయని రైతులు లబొదిబో మంటున్నారు.దీంతో కర్షకులు ఏమి చేయాలన్న ఆలోచనలో పడ్డారు. కనీసం పెట్టుబడులు వస్తా యనుకుంటే నిత్యం వర్షాలు ముంచేత్తుతున్నాయి. వర్షం నీరు పోలాలల్లో చేరడంతో పత్తితో పాటు ఉన్న కంది పంటలు కూడ దక్కె నమ్మకం కలుగడం లేదని పలు గ్రామాల రైతులు అంటున్నారు. సుమారు మూడు సంవత్సరాల నుండి రైతన్నలు సాగు చేసిన పంటలు దక్కక పడరాన్ని పాట్లు పడుతున్నారు. ప్రభుత్వం మాత్రం రైతుల గోస అసలుకే పట్టించుకోవడం లేదు. గతంలో ఎకరాకు 10 నుండి 18 క్వింటాళ్లు దిగుబడి వచ్చిన పత్తి ఈ ఏడాది నాలుగు నుండి ఐదు క్వింటాళ్లు దాటడం లేదని పలు గ్రామాల రైతులు చెబుతున్నారు.ఎకరాకు సుమారు రూ.30వేల నుండి, రూ.40వేల వరకు ఖర్చు పెట్టారు.

**కౌలు రైతుల పరిస్థితి గోరం...**

కౌలు రైతుల పరిస్థితి మరింత గోరంగా మారుతుంది.ఎకరాకు రూ.10వేల నుండి రూ.15వేలు భూములను కౌలుకు వేసుకోని పత్తి , కంది పంటలు సాగు చేశారు. వేలల్లో పెట్టుబడులు పెట్టారు.తీర వరుణ దేవుడు నట్టెట ముంచేశాడు. చేసిన అప్పులు, పెట్టిన పెట్టుబడులు ఏలా అని కౌలు రైతులు తలలు పట్టుకుంటున్నారు. కనీసం పెట్టుబడులు వస్తే అదే మహబాగ్యం అని వేడుకుంటున్నారు.

**పెట్టుబడులు వస్తే పుణ్యం...**

పత్తి పంటలు సాగుచేసిన రైతులకు వరుణ దేవుడు నట్టెట ముంచేశాడు. కురిసిన భారీ వర్షాలకు కనీసం పెట్టుబడులు వస్తే పుణ్యం అని మండలంలోని పలు గ్రామాల రైతులు అంటున్నారు.తడిసిన పత్తి తీయాలన్న కూలీలు రావడం లేదని, రోజుకు రూ.400నుండి రూ.500లు కూలి చెల్లిస్తే కులీలు వస్తున్నారని రైతులు అంటున్నారు.లక్షల్లో పెట్టుబడులు పెట్టారు. కనీసం వేళల్లో పంటలు దక్కుతాయా లేదా అని అంటున్నారు.

## కౌలు రైతుకు కష్ట కాలం...

- చేతికొచ్చిన పత్తి పంట వర్షం నీరులో తడిసి ముద్ద
- వందల ఎకరాల్లో తడిసిన పత్తి పంట
- కూలీల కొరత ఉన్న రైతుకు ఆకాల వర్షం ముంచింది



**బషీరాబాద్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 29):** బషీరాబాద్ మండల పరిధిలోని జీవన్గి, క్యాద్గిరా, మైల్వార్, నిలపల్లి, గొట్టిగా, నవల్గా, తదితర గ్రామాలలో కౌలు రైతులు కౌలుకి ఒక్క ఎకరాకు10 నుండి 25వేల వరకు కౌలు ఇచ్చి వేసుకున్న పొలాలలో పత్తి పంట సాగుకు 30 వేల నుండి దాదాపు 45 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టారు. విత్తనం నాటడం మొదలుకొని పంట చేతికొచ్చే వరకు ఎకరాకు పెట్టుబడి 30 నుండి 45 వేల రూపాయల వరకు వచ్చిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా కూలీల కొరత తో చేతికొచ్చిన పంట తీసే సమయంలో కూలీల బెడద పెరగడంతో రైతు అలసిపోయాడు. విత్తనం నాటే సమయంలో అతివృష్టి ప్రభావంతో పెట్టుబడి పెరిగింది. పత్తి తీసే సమయంలో కూలీలు దొరకక అతివృష్టి ప్రభావంతో పత్తి పొలాలు మొత్తం నీట మునిగాయి.. దిగులుతో ఉన్న రైతుకు ప్రభుత్వం ఆదకోవాలని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## అకాల వర్షలతో ఆకాశం గుండె బరువు దించుకుంది...

**పంటలను నీట ముంచి రైతన్నల గుండెలను బరువెక్కించి..రైతన్నలను దిక్కుతోచని స్థితిలో నిలిపింది**



**చౌడాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29):** గత రెండు రోజులుగా కురుస్తున్న మొంథా తుఫాను అకాల వర్షాలకు అధిక వర్షపాతం మరియు ఈదురుగాలుల కారణంగా పంటలకు తీవ్ర నష్టం వాటిల్లడమే కాకుండా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని వివిధ గ్రామాలలో వరి,పత్తి,మొక్కజొన్న వంటి పంటలు అకాల వర్షాలతో విస్తృతంగా చాలా దెబ్బతినడం జరిగింది.పంట కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో ఈ అకాల వర్షాల పట్ల వరి పంట అంతా నీటిలో మునగడం జరిగింది. అంతేకాకుండా మొక్కజొన్న కల్లాలలోనే ఉండడంవల్ల ఎక్కడికక్కడ అట్లే ఉండడంవల్ల మొక్కలకు ఫంగస్ రావడంతో వాటిని కొనడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో ఆరుకాలం కష్టపడ్డ పంట నాశనం అవుతుందని రైతులు కన్నీరు మున్నిరుతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందలాది ఎకరాల వరి, మొక్కజొన్నలు వర్షంలో తడిసిపోయాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. చౌడాపూర్ మండలంలో అకాల వర్షం కారణంగా వరి,కళ్ళలలో ఉన్న మొక్కజొన్న పంటలు నీట మునిగాయి. ఈ నష్టాలకు తమను ఆదుకోని, నష్ట పరిహారం ఇవ్వాలని బాధిత రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ వివిధ గ్రామాల మండల పరిధిలోని ప్రజలు వేడుకుంటున్నారు.



కల్లాలలోనే ఉన్న మొక్కజొన్నలు.



నీట మునిగిన వరి చేను పంట దృశ్యం.

# మణికొండలో శతచండీయాగము పూర్ణాహుతి...

మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29)ః మణికొండ మున్సిపల్‌లోని స్వర్ణ దేవాలయం నుందు బుధవారం శత చండీయాగము పూర్ణాహుతి శ్రీ శృంగేరి శారదా పీఠాధీశ్వర స్వామి శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతీ స్వామి వారి హస్తాలచే మహకుంభాభిషేకం జరిగింది. ఈ సందర్భంగా పూజా కార్యాక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, తలారి మల్లేష్, పూర్వ ధర్మాధికారి చతుర్వేదుల చంద్రమౌళి, కశ్యప్ చతుర్వేది, మాజీ డిజిపి అరవిందకుమార్, అడ్మినిస్ట్రేషన్ మురళి, రామక్రిష్ణారెడ్డి, శ్రీరాములు, శ్రవణ్, గంగాధర్ తదితరులు పాల్గొని స్వామివారి దీవెనలు పొందారు.



# తెలంగాణ తాజా మాజీ సర్పంచుల పనితీరు దేశానికి ఆదర్శం

▶▶ గ్రామపంచాయతీల అభివృద్ధిసొంతంగా సమకూర్చుకునే ఆదాయవనరులపై ఆధారపడి వుంటుంది ▶▶ తాజా మాజీ సర్పంచులకు ఎన్ఐఆర్‌డి ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల అధికారుల ప్రశంసలు ▶▶ వివరాలు తెలిపిన సర్పంచుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనర్సింహ్మారెడ్డి





కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29): గ్రామపంచాయతీల అభివృద్ధి సొంతంగా సమకూర్చుకునే ఆదాయ వనరులపై ఆధారపడి ఉంటుందని కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి అన్నారు. జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ రాజేంద్రనగర్ వారి ఆధ్వర్యంలో హైద్రాబాద్ వికాస్ ఆడిటోరియంలో బుధవారం హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన పంచాయతీరాజ్ సీనియర్ అధికారులతో ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్‌లో తాను పాల్గొన్నట్లు లక్ష్మీనర్సింహ్మా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ద్వారా గ్రామపంచాయతీకి ఉన్న వివిధ అధికారాలు, వినియోగాల గురించి కాన్ఫరెన్స్‌లో తాను వివరించడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ ద్వారా సొంత ఆదాయ వనరుల పెంపులో భాగంగా ఇంటి పన్ను, వినోదపు పన్ను, వారాంతపు సంత, వృత్తి వ్యాపార లైసెన్సుల మంజూరి ద్వారా వచ్చే వివిధ ఆదాయ వనరుల వివరాలు, సర్పంచ్‌లుగా తాము పన్నుల వసూలుకు తీసుకున్న జాగ్రత్తల గురించి వివరించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 40 మంది అధికారులు, కన్సల్టెంట్లు పాల్గొన్నట్లు ఆయన వివరించారు. గ్రామపంచాయతీల అభివృద్ధిలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధుల భాగస్వామ్యంతో పాటు సొంత ఆదాయ వనరుల కూర్పు కూడ చాలా ముఖ్యమని కాన్ఫరెన్స్‌లో వివరించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీల అభివృద్ధి పాలకవర్గం సమిష్టి కృషి, ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యపడుతుందని పేర్కొన్నట్లు చెప్పారు. తెలంగాణలో తాజా మాజీ సర్పంచులు చేసిన అభివృద్ధికి దేశవ్యాప్తంగా గుర్తింపు లభించిందని తదనుగుణంగానే రాష్ట్రానికి ఎన్నో జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు అందాయని తెలిపారు.తాజా మాజీ సర్పంచుల పనితీరును వివిధ రాష్ట్రాల అధికారులు ప్రశంశించినట్లు, తెలంగాణ గ్రామాలలో జరిగిన అభివృద్ధి దేశానికి రోల్ మాడల్ అని కితాబునిచ్చినట్లు లక్ష్మీనర్సింహ్మారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో కాన్ఫరెన్స్‌లో నిర్వాహకులు ప్రొఫెసర్లు దిలీప్‌కుమార్‌పాల్, అంజన్‌కుమార్ బాంజియా, అన్నా దొరై, అజిత్ కుమార్, ఆశాలత, ఉపేందర్, రాజేందర్, విద్యులత తదితరులు పాల్గొన్నట్లు లక్ష్మీనర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**–మాజీ మంత్రి పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29)ః రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి అన్నారు. మండల పరిధిలోని రావులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం డీసీఎంఎస్ మాజీ ఛైర్మెన్ పి.కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్‌ల ఆధ్వర్యంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి సమక్షంలో ముడిమ్యాల సొసైటి డైరెక్టర్ కేసారం నరేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటికే నర్సింగ్‌రావు, కె.మధు, లక్ష్మణ్‌కుమార్, బూర్ల మల్లేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మాజీ మంత్రి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసుగు చెందారని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గోనె కరుణాకర్‌రెడ్డి, శేరి రాజు, సొసైటి డైరెక్టర్ మాధవరెడ్డి, ముడిమ్యాల మాజీ సర్పంచ్ శేరి స్వర్ణలతదర్శన్, మాజీ ఉపసర్పంచులు శేరి శ్రీనివాస్, గోనె మాధవ్‌రెడ్డి, నాయకులు బి.శ్రీనివాస్, మధుసూదన్‌గౌడ్, కె.రాము, బి.శివకుమార్ తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాలకు నిండుకుండలా సురసముద్రం చెరువు

–పొంగి పొర్లుతున్న అలుగును వీక్షించేందుకు తరలివస్తున్న ప్రజలు – ప్రమాదాలు చోటు చేసుకోకుండా సిఐ జానకిరామ్ రెడ్డి, ఎస్సై వెంకటేష్‌ల ఆధ్వర్యంలో పకడ్బందీ చర్యలు పూర్తి జలంతో నిండిన చెరువుతో ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు స్థానికులు





ఆమనగల్లు మేజర్ న్యూస్ (అక్టోబర్ 29)మొంథా తుఫాను కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ఆమనగల్లు సురసముద్రం చెరువు నిండుకుండలా మారింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న మోస్తారు వర్షాలతో నీరు అంతంత మాత్రమే చెరువులోకి చేరుకోగా మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఎగువ నుండి వస్తున్న వరద నీటితో సురసముద్రం ఒక్కసారిగా నిండుకుండలా మారి అలుగు పొంగిపొర్లుతున్నది. దీంతో జలకలతో ఉట్టిపడుతున్న సురసముద్రం చెరువును వీక్షించేందుకు పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలి వస్తున్నారు. సురసముద్రం చెరువు జలకలతో నిండిన నేపథ్యంలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఆమనగలు సీఐ జానకిరామ్ రెడ్డి ,ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పకడ్బందీ చర్యలు చేపట్టారు. కాగా చెరువు నిండుకుండలా మారడంతో భూగర్భ జలాలు పెరిగి తమ ఇబ్బందులు తొలిగిపోతాయని రైతులు ఆయకట్టు రైతులు, స్థానికులు, ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏటా చెరువు పూర్తిస్థాయిలో నీటితో ఉన్నందున పంటల సాగుకు చెరువు నీటిని వినియోగించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. అదేవిధంగా భారీ వర్షాలకు వరద నీటి ఉధృతితో మండల పరిధిలోని మేడిగడ్డ, శంకర్ కొండ తండాల మధ్య ఉన్న ఖత్వవాగు పొంగిపొర్లుతుంది.

# మంచినీటి సరఫరా నిల్ బిల్లులు ఫుల్

★వర్షాకాలంలో కూడా నీటిని కొలుగోలు చేస్తున్న బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ పనితీరును అభినం దించ వలసిందే !. ప్రజలకు మంచినీటి కనెక్షన్లు ఉంటాయి కానీ నీళ్లు మాత్రం రావు. మంచినీటి బిల్లులు మాత్రం క్రమం తప్పకుండా వినియోగదారులకు అందజేస్తారు. విచిత్రమైన విషయం ఏమిటంటే వర్షాకాలంలో కూడా మంచినీటి ట్యాంకర్లను కొనుగోలు చేస్తున్న దుస్థితి ఒక్క బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కి దక్కుతుంది.ఇది జలమండలి అధికారుల పనితీరు.ఈ విషయాన్ని స్థానిక ప్రజలు జలమండలి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారు కనికరించకపోవడంతో. చేసేది ఏమీ లేక ట్యాంకర్లపై ఆధారపడుతున్నారు. కార్పొరేషన్ ప్రజల అవస్థలు చూడలేక స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు హరీష్ గౌడ్ బుధవారం జలమండలి జిఎం శ్రీనివాస్ రెడ్డిని మంచినీటి సరఫరా కానీ నివాసాలకు బిల్లులను మినహాయించాలని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన జిఎం శ్రీనివాస్ రెడ్డి ఈ సమస్యని జలమండలి ఎండి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హరీష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బైరాగి గూడా గంధం గూడ పరిసర కాలనీవాసులు మంచినీరు సరఫరా కాకపోయినా క్రమం తప్పకుండా నీటి బిల్లులను కడుతున్నారని అన్నారు. హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ నీటిని సరఫరా చేయకుండా వినియోగదారుల కు నీటి బిల్లులు ఎలా వేస్తారు అని ప్రశ్నించారు?. గత మూడు సంవత్సరాల నుండి కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లోని నివాసాలకు నీటి సరఫరా కాకుండానే వేలకొద్దీ బిల్లులను వేశారని మండిపడ్డారు.మంచినీటిని సరఫరా చేసి బిల్లులను వసూలు చేయాలని లేని పక్షంలో నీటి సరఫరా కాని నివాసాలకు మంచినీటి బిల్లులను మినహాయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రవి చారి రమేష్ పాల్గొన్నారు.

# రెండవ రోజు భూనిర్వాసితులకు చెక్కుల పంపిణీ



కందుకూరు,మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29): మండలంలోని తిమ్మాయిపల్లి రెవెన్యూ పరిధిలోని తొమ్మిది సర్వేనంబర్‌లో భూములు కోల్పోయిన రైతులకు చెక్కులు పంపిణీ చేశారు. బుధవారం ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి 20 ఎకరాలకు భూసేకరణకు సమ్మతిపత్రం ఇచ్చిన ముగ్గురు రైతులకు 10 కోట్ల రూపాయల చెక్కులను అందించారు. మిగితా రైతులకు నేడు, రేపు చెక్కుల పంపిణీ చేయడం జరుగుతుందని ఆర్డీవో తెలిపారు. భూములు కోల్పోయిన ప్రతి రైతుతుకు 121గజాల ఇంటిస్థలం ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.

# విద్యార్థులకు పోలీసుల సేవలపట్ల అవగాహన



కందుకూరు, మేజర్‌న్యూస్( అక్టోబర్ 29): పోలీసుల విధులు,బాధ్యతలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.పోలీసుల అధికారుల విధులు, బాధ్యతలు ప్రజా రక్షణలో పోలీస్ విభాగం పాత్ర చట్టపరమైన అవగాహన తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు పోలీస్టేషన్ సందిర్శించి వివిధ భాగాల పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో సీఐ సీతారాం, ఎస్.ఐలు కె.పరమేష్, బి.రమేష్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 1న చేప పిల్లల పంపిణీ ప్రారంభం...

- శామీర్‌పేట్ పెద్ద చెరువులో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా
- హాజరు కానున్న ఈటల రాజేందర్, చామకూర మల్లారెడ్డి
- మత్స్యకారుల్లో హర్షం
- మేడ్చల్ జిల్లాలో 68.05 లక్షల చేప పిల్లల జారవిడత

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్, 29):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో చేప పిల్లల ఉచిత పంపిణీకి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. అన్ని ఏర్పాట్లు పూర్తి కాగా, నవంబర్ 1న ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించనున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.



చేప పిల్లల జారవిడత కార్యక్రమం కోసం శామీర్‌పేట్ పెద్ద చెరువును ముఖ్య కేంద్రంగా ఎంపిక చేసినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి సుకీర్తన తెలిపారు. జిల్లా మత్స్యశాఖ అధికారిణి సుకీర్తన పేర్కొన్న వివరాల ప్రకారం, ఈసారి మొత్తం 68.05 లక్షల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. వీటిలో పెద్ద సైజు చేప పిల్లలు (80–100 మిల్లీమీటర్లు) 13.67 లక్షలు, చిన్న సైజు (35–40 మిల్లీమీటర్లు) 54.38 లక్షలు ఉన్నాయి. ఈ చేప పిల్లల్లో నాలుగు రకాల జాతులు ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు.

శామీర్‌పేట్ మండలంలోని 68 చెరువుల్లో 23,04,740 చేప పిల్లలు, మేడ్చల్ మండలంలోని 78 చెరువుల్లో 21,64,230, కీసర మండలంలోని 25 చెరువుల్లో 4,59,120, ఘట్కేసర్ మండలంలోని 18 చెరువుల్లో 4,50,650, కుత్బుల్లాపూర్ మండలంలోని 4 చెరువుల్లో 3,84,154, దుండిగల్ మండలంలోని చెరువుల్లో 6,81,510, బాచుపల్లి మండలంలోని ఐదు చెరువుల్లో 78,840, అల్వాల్ మండలంలోని రెండు చెరువుల్లో 23,520, కాప్రా మండలంలోని ఏడు చెరువుల్లో 1,19,460, మేడిపల్లి మండలంలోని రెండు చెరువుల్లో 39,120 చేప పిల్లలు వదిలి వేయనున్నారు.

జిల్లాలో ప్రస్తుతం 82 ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయి. వీటిలో 3,738 మంది సభ్యులు ఉన్నారు. మత్స్యకారుల ఆర్థిక స్థితిని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం, వారికి జీవనోపాధి అవకాశాలను కల్పిస్తూ ఆదాయ వనరుగా నిలుస్తోంది.

"చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నవంబర్ 1న ప్రారంభిస్తాం. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొననున్నారు. చేప పిల్లల జారవిడతకు జిల్లాలోని శామీర్‌పేట్ పెద్ద చెరువును ఎంపిక చేశాం. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు గుర్తించిన 233 చెరువుల్లో చేప పిల్లల పంపిణీ కొనసాగుతుంది."

**– సుకీర్తన, జిల్లా మత్స్యశాఖ అధికారి, మేడ్చల్ జిల్లా**



గత ఏడాది జిల్లాలో 62 మత్స్య సహకార సంఘాల ఆధ్వర్యంలో 233 చెరువుల్లో మొత్తం 68.05 లక్షల ఉచిత చేప పిల్లలు పంపిణీ చేశారు. వాటిలో పెద్ద సైజు చేప పిల్లలు (80–100 ఎం.ఎం.) 13.67 లక్షలు, చిన్న సైజు చేప పిల్లలు (40–45 ఎం.ఎం.) 54.38 లక్షలు ఉన్నట్లు మత్స్యశాఖ వెల్లడించింది. ప్రతి సంవత్సరం చేప పిల్లల ఉచిత పంపిణీ ద్వారా మత్స్యకారులకు ఆర్థిక చేయూత అందించడం ప్రభుత్వ ప్రధాన సంకల్పం. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని 233 చెరువులు, కుంటలు చేపల పెంపకానికి అనువుగా ఉన్నాయని మత్స్యశాఖ గుర్తించింది. ఈ నేపథ్యంలో 2025–26 సంవత్సరానికి 68.05 లక్షల చేప పిల్లల పంపిణీ లక్ష్యంగా శాఖ ముందుకు సాగుతోంది.

# అకాల వర్షం – రోడ్లపై తడిసి ముద్దైన ధాన్యం కుప్పలు



### జిల్లా వ్యాప్తంగా ఇబ్బందుల్లో రైతులు

**మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 29):**
అకాల వర్షాలు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో మేడ్చల్, శామీర్‌పేట్, మూడు చింతలపల్లి, కీసర, ఘట్కేసర్, మేడిపల్లి మండలాల పరిధిలో పండిన వరి పంటలు, కోసిన ధాన్యం తడిసి నష్టపోయాయి.

మండలాల వ్యాప్తంగా పలు గ్రామాల్లో రైతులు పండించిన వరిని ఇంటి ముందు, రోడ్ల పక్కన, పంట మైదానాల్లో ఆరబోసి ఉంచారు. అయితే కుండపోత వర్షాలతో ఆ ధాన్యం తడిసి ముద్దయింది. చాలామంది రైతులు తార్పాల్‌లు, కవర్లు, పరదాలతో కప్పి ఉంచినప్పటికీ, వర్షపు నీరు లోపలికి చేరి వడ్లు తడవడంతో పంటకు నష్టం వాటిల్లిందని తెలిపారు.

కొనుగోలు కేంద్రాలు ఇంకా పూర్తి స్థాయిలో ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటను రక్షించుకోవడానికి రాత్రింబవళ్లు తడిసిన ధాన్యాన్ని కాపాడేందుకు రైతులు కష్టపడుతున్నారు. తడిసిన వడ్లను మళ్లీ ఆరబెట్టేందుకు సరైన వసతులు లేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పలు గ్రామాల్లో రోడ్లపైనే ధాన్యం కుప్పల చుట్టూ నీరు నిలిచి ఉంది. వడ్లు తడిసి ముద్దయి రైతులు నిస్సహాయంగా మారారు. పంట చేతికి వచ్చే సమయాన వర్షాలు రావడంతో రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు. పొలాల్లో నిలిచిన నీటివల్ల వడ్లు మొలకలు వస్తాయేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

రైతులు ప్రభుత్వాన్ని కోరుతూ,..వెంటనే అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, తడిసిన ధాన్యాన్ని రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని, లేకపోతే వారి కష్టం వృథా అవుతుందని అన్నారు.



### కొడంగల్ వెంకటేశ్వర స్వామి ఆలయ విస్తరణలో
## ఇండ్లు కోల్పోతున్న బాధితులకు చెక్కుల పంపిణీ...
### బాధితులను సన్మానించి చెక్కులు అందజేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్...






**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29):** వికారాబాద్ జిల్లా కోడంగల్ లోని శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ విస్తరణలో బాగంగా ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ బుధవారం తన ఛాంబర్‌లో నష్టపరిహార చెక్కులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నా యక్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, సంబంధిత అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే టిఆర్ఆర్‌ను కలిసిన పరిగి ఎంపీడీవో హరిప్రియ రెడ్డి...



పరిగి. మేజర్ న్యూస్ (అక్టోబర్ 29). పరిగి మండల పరిషత్ అధికారిగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన హరిప్రియ రెడ్డి బుధవారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాం మోహన్ రెడ్డి ను హైదరా బాద్‌లో ఆయన నివాసంలో మర్యా దపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే టిఆర్ ఆర్ హరిప్రియ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. పరిగి మండల అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేయాలని సూచించారు.

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో
## కాంగ్రెస్ విజయం ఖాయం



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29)**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా బుధవారం షేక్ పెట్ 41వ బూత్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో గెలిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, స్థానిక నాయకులు ఎండి ఇర్ఫాన్, మాణిక్యం, బాల్ రాజ్, వెంకటేష్ జిల్లా నాయకులు పరిగి మండలాల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, కుల్కచర్ల బీసీ సెల్ అధ్యక్షులు మహేష్ కుమార్, యూత్ అధ్యక్షులు జంగయ్య ముదిరాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాయింట్, బ్లాక్ లెవెల్ బ్యాంకర్స్ సమావేశాలు వాయిదా
### వాతావరణ ప్రతికూలత కారణంగా నిర్ణయం : ఎల్డీఎం శివప్రసాద్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ అక్టోబర్, 29): నేడు (అక్టోబర్,30) నిర్వహించాల్సిన జాయింట్ మరియు బ్లాక్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశాలు వాతావరణ ప్రతికూల పరిస్థితుల కారణంగా వాయిదా వేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ (ఎల్డిఎం) శివప్రసాద్ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఈ సమావేశాల కొత్త తేదీలను తరువాత తెలియజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## గ్రంథాలయ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29)ః గ్రంథాలయ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎ.మధుసూదన్‌రెడ్డిలు స్పష్టం చేశారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో రూ.2కోట్లతో డిజిటల్ గ్రంథాలయ నిర్మాణం జరుగుతుంది. డిజిటల్ గ్రంథాలయ నిర్మాణంను స్థానిక నేతలతో కలిసి బుధవారం పరిశీలించారు. సంబంధిత అధికారులకు నిర్మాణ సంస్థ ప్రతినిధులకు పలు సూచనలు, సలహాలు వారు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... తహసీల్దార్ కార్యాలయ రోడ్డుకు గ్రంథాలయం ముందు వ్యాపార వాణిజ్య సముదాయ సెట్టర్స్ నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. చేవెళ్ల ప్రాంత ప్రజలకు మెరుగైన డిజిటల్ గ్రంథాలయ సేవలు త్వరలో అందనున్నాయన్నారు. గ్రంథపాఠకులు గ్రంథాలయంను సద్వినియోం చేసుకోవాలని సూచించారు. గ్రంథ పఠనంతో విజ్ఞానం, మేథోసంపతి పెరుగుతుందన్నారు. విద్యార్థులకు, యువకులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి ఈ డిజిటల్ గ్రంథాలయ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎ.మధుసూదన్‌రెడ్డి, సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ ఎస్. బల్వంత్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మాలతికృష్ణారెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ డైరెక్టర్ గౌండ్ల యాదయ్య, సర్పంచులు మధుసూదన్‌గుప్తా, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, పాండు, పి.ప్రభాకర్, నాయకులు బ్యాగరి విజయ్ తదితరులు ఉన్నారు.



# ఎడతెరిపిలేని వర్షాలతో పత్తిరైతు కుదేలు

- చేతికొచ్చిన పత్తిపంట తమకళ్ళ ముందే తడిసి ముద్దయి, నల్లబడడంతో ఆందోళనలో రైతుకుటుంబాలు
- తడిసిన పత్తిని తేమశాతంతో నిమిత్తం లేకుండ సిసిఐ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలుచేసి పత్తిరైతులను ఆదుకోవాలంటున్న మండలవాసులు



నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29): నందిగామ మండల వ్యాప్తంగా గత వారం రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలతో జనజీవనం పూర్తిగా స్థంభించిపోయింది. ప్రధానంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని నర్సప్పగూడ, అంతిరెడ్డిగూడ, మేకగూడ, మామిడిపల్లి, వీర్లపల్లి తదితర గ్రామాలలో రైతులు ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పత్తిపంట తీరా చేతికొచ్చే దశలో అనుకోని విధంగా వర్షాలు కురువడంతో చేనుపైనే పత్తి పూర్తిగా తడిసి, నల్లబడుతుండడంతో పత్తిరైతులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. వాణిజ్య పంటలైన పత్తి, కూరగాయల సాగుపై మండల రైతులు ఆధారపడి వ్యవసాయం చేసుకుంటుండగా మొంథా తుఫాన్ ప్రభావంతో పత్తిపంటతో పాటు వరి, కూరగాయల పంటలు దెబ్బతిని అన్నదాతల కుటుంబాల్లో ఆందోళన మిగిల్చింది. తుఫాన్ వర్షాలను ప్రకృతి వైపరీత్యాల కింద పరిగణించి రాష్ట్ర ప్రభుత్వం వర్షాలతో తడిసి, నల్లబడ్డ పత్తిని సిసిఐ ద్వారా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని మండలంలోని వివిధ రాజకీయపార్టీల నాయకులు, ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# నా భూమి నాకు కావాలి...

**- 1800లకే 1.18 ఎకరాల భూమిని కాజే చేసిన మాజీ సర్పంచ్.. - న్యాయం చేయాలని తాసిల్దార్‌కు వినతి..**



పూడూర్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 29): తన భూమిపై ఉన్న లోన్ ఇన్వాల్వ్ చేస్తానని చెప్పి మాజీ సర్పంచ్ అబ్దుల్ కరీం తమ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని బాధిత రైతు అనీష్ పాషా ఆరోపించారు.వికారాబాద్ జిల్లా పూడూర్ మండల పరిధిలోని కేరవెల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ తన అండదండలను ఉపయోగించి అమాయక రైతు నుంచి భూమికాజేయాలని పన్నాగం పండినట్లు తెలుస్తోంది. స్థానికులు మరియు బాధిత రైతు అనిస్ తెలిపిన వివరాల ప్రకారం పూడూరు మండల పరిధిలోని కేరవెల్లి(సోమను గుర్తి) గ్రామం సర్వే నంబర్ 116 లో ఉన్న 1.18 ఎకరాలు భూమిని మాజీ సర్పంచ్ కరీం తన భూమిని కాజే చేసాడని ఆరోపించారు. తాసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో తాను మత్తులో ఉన్నానని తనకు 1800 రూపాయలు ఇచ్చి తన భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు.భూ సమస్యను పరిష్కరించాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామన్నారు. గ్రామీణ ప్రాంత రైతులు విరాసత్ కోసం స్థానిక తాసిల్దార్ కార్యాలయం చుట్టూ ఎన్ని సార్లు తిరిగిన తమ భూములు మాత్రం మారడం లేదని భూ బకాసురులు రియాల్టర్ల చెబితే భూములు ఎలా మారుతున్నాయో చెప్పాలని పలువురు రైతు లు ప్రశ్నిస్తున్నారు. మళ్లీ పట్వారి వ్యవస్థ రావడంతో స్థానిక రైతుల్లో ఆందోళన భయం మొదలైందని వారు చెప్తున్నారు.



పేద రైతు రైతుకు ఉన్న 1.18 ఎకరాల భూమిని కాజేయాలని చూసిన మాజీ సర్పంచ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తాసిల్దార్ కార్యాలయం నందు ఆందోళనకు దిగారు.మజీద్ సదర్ అయిన మాజీ సర్పంచ్ అబ్దుల్ కరీం ఇలాంటి పనులు చేయడం సిగ్గుచేటని గ్రామస్తులు అన్నారు.తక్షణమే తను చేసిన తప్పిదాన్ని ఒప్పుకొని గ్రామ పెద్దల సమక్షంలో బాధితుడికి తిరిగి భూమిని అప్పగించాలని వారు డిమాండ్ చేశారు.మాజీ సర్పంచ్ కరీం పేదలకు న్యాయం చేస్తాడని పేదల పక్షాన నిలబడతాడని ప్రజలందరూ అనుకుంటే తను మాత్రం భూ బకాసురుడిలా పేదల భూములను దండుకొని తను సొమ్ము చేసుకోవాలని ఆలోచిస్తున్నట్లు ఇప్పుడిప్పుడే అర్థమవుతుందని గ్రామస్తులు అన్నారు. రిజిస్ట్రేషన్ ను రద్దుచేసి బాధితుడు అయినా అనీష్ భాషాకు న్యాయం చేయాలని పోలీసులకు స్థానిక తాసిల్దారుకు విన్నవించారు.

## మొంథా తుఫాన్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29)ః మొంథా తుఫాన్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దక్షిణ తెలంగాణ వైపు దూసుకొస్తున్న మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా బలమైన గాలులు, వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా ఉండాలన్నారు. విద్యుత్ తీగలు, చెట్లు కూలే ప్రమాదం ఉన్న ప్రాంతాల వద్ద జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు, వృద్ధులు ఇంటి లోపలే ఉండేలా చూడాలన్నారు. వ్యవసాయ పొలాలకు వెళ్లేటప్పుడు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖ అధికారులు అందుబాటులో ఉండి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల భద్రత మనందరి బాధ్యత అని, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులను సంప్రదించాలన్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావం నేలమట్టమైన పంటలు



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29) మొంథా తుఫాన్ ప్రభావం వలన కుల్కచర్ల మండలంలో బుధవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం పడుతుంది. దీంతో మండలంలో ప్రధాన పంటలైన వరి, మొక్కజొన్న, కంది, చిరు ధాన్యం పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం శ్రమించి పంట చేతికొచ్చే సమయానికి వర్షం కారణంగా నీట మునగడంతో రైతులు గోస అంత ఇంత కాదని చెప్పాలి. ఈసారి తుఫాన్ చాలా వేగంగా వహించి, రైతులను పెద్ద మొత్తంలో ఊబిలోకి నెట్టింది. బుధవారం నుంచి భారీ తుఫాన్ వల్ల భారీ వర్షాలు కురిసి జనం జీవితాలను దెబ్బతీస్తూ పల్లె ప్రాంతాల్లో విస్తృతంగా పంట పొలాలను నాశనం చేసింది. ముఖ్యంగా కుల్కచర్ల, చాపలగూడెం, అంతరం, పుట్టపహాడ్ తదితర గ్రామాలలో పంటలు గాలి తుఫానుతో పాటు వర్షం ముప్పుతో కింద పడిపోవడం వలన రైతులకు పెద్ద ఆర్థిక నష్టం కలిగింది. ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## అనంతగిరి కార్తీక మాస పెద్ద జాతరకు స్పీకర్‌కు

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన ఈవో



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29): అనంతగిరి శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవస్థానం కార్తీక మాస పెద్ద జాతర ఉత్సవాల ఆహ్వాన పత్రికను బుధవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు నగరంలోని ఆయన అధికార నివాసంలో ఆలయ అధికారులు, పూజారులు అందించి ఆహ్వానించారు.అక్టోబర్ 31 నుండి 15 రోజుల పాటు జరిగే శ్రీ అనంతపద్మనాభ స్వామి కార్తీక మాస పెద్ద జాతరకు చేసిన ఏర్పాట్లు, భక్తులకు వసతి సౌకర్యాలపై ఆలయ ధర్మకర్త పద్మనాభం, ఈఓ నరేందర్ లతో స్పీకర్ చర్చించి, పలు సూచనలు చేశారు.

# డిజిటల్ పేమెంట్లకే ప్రజల మొగ్గు

- పల్లెలకు విస్తరించిన స్మార్ట్ చెల్లింపులు
- సూపర్ మార్కెట్ నుంచి టీ కొట్టు వరకు ఆన్లైన్ లావాదేవీలే అధికం




**శామీర్ పేట, మేజర్ న్యూస్ (అక్టోబరు,29):**
..మారు మూల గ్రామాల్లో సైతం డిజిటల్ లావాదేవీలు ఊపందుకున్నాయి. రోజురోజుకూ ఆన్ లైన్ చెల్లింపులపై ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు. డిజిటల్ ఇండియాగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నగదు రహిత లావాదేవీ విధానం కరోనా తర్వాత నుంచి మరింత జోరందుకుంది. మొదట్లో పట్టణాలకే పరిమితమైన డిజిటల్ పేమెంట్లు ఇప్పుడు గ్రామాలకూ విస్తరించాయి. స్మార్ట్ ఫోన్ ఉండి ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం, యోనో తదితర నగదు లావాదేవీల యాప్ లు ఉంటే చాలు కరెన్సీతో పనిలేకుండా చెల్లింపులు చేస్తున్నారు. టీ కొట్టులో సింగిల్ టీ నుంచి మాల్స్ వరకూ మార్కెట్లో కూరగాయలు మొదలుకొని, జ్యువెలరీ షాపుల్లో బంగారం కొనుగోళ్ల వరకూ డిజిటల్ పేమెంట్లు ఎక్కువగా జరుగుతున్నాయి. డిజిటల్ లావాదేవీలతో దుకాణాల్లో చిల్లర కష్టాలు తీరాయి. షాపుల్లో క్యూఆర్ కోడ్‌లు, మొబైల్ /బ్యాంకు అకౌంట్ నంబర్‌లతో డిజిటల్ పేమెంట్లతో డబ్బు చెల్లిస్తున్నారు.

**విస్తరిస్తున్న ఆన్‌లైన్ లావాదేవీలు..**

ఏ గ్రామంలో చూసినా చిన్న చిన్న షాపుల్లో సైతం క్యూఆర్(క్విక్ రెస్పాన్స్) కోడ్ స్కాన్ చేసి డబ్బు చెల్లిస్తున్నారు. మేడ్చల్ జిల్లా తూముకుంట, అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కేంద్రాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాలలోని తోపుడు బండ్లు, సైకిళ్లపై అరటి జామ పండ్లు అమ్మేవారు కూడా డిజిటల్ లావాదేవీలకు మొగ్గు చూపుతున్నారు. తక్కువ సమయంలో సురక్షితమైన చెల్లింపులు జరుగుతుండంతో వీటికి ఆదరణ పెరిగింది. కిరాణా షాపులో నిత్యవసర సరుకులు, పెట్రోల్,మొబైల్, కేబుల్ రీఛార్జి లకు, విద్యుత్ గ్యాస్ బిల్లులు, క్రెడిట్ కార్డు బిల్లులు ఇలా అన్నిటికీ ఆన్లైన్ పేమెంట్లే చేస్తున్నారు. వారాంతపు సంతల్లోనూ ఆన్లైన్ పేమెంట్లు ఎక్కువయ్యాయి.

**చెల్లింపులు సులభతరం..జాగ్రత్తలు తప్పనిసరి**
**జి.గురువయ్య : సిఐ జీనోమ్ వ్యాలీ**



డిజిటల్ చెల్లింపుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలతో వినియోగదారులు అవగాహన పెంచుకోవాలి. సైబర్ నేరాల పట్ల చైతన్యవంతం కావాలి. యూపీఏ చెల్లింపు సమయంలో సీక్రెట్ కోడ్ ఇతరులకు ఇవ్వద్దు. తెలియని వ్యక్తులు బ్యాంకు సిబ్బంది పేరిట ఫోన్ కాల్స్ వస్తే స్పందించొద్దు. ఒకవేళ స్పందించిన ఓటీపీ నంబర్లు చెప్పొద్దు. డిజిటల్ పేమెంట్లలో జాగ్రత్తలు తీసుకోవాలి.

**గంగి శెట్టి సంతోష్ కుమార్ గుప్తా,**
**కిరాణా దుకాణం యజమాని**
**: మూడు చింతల పల్లి**



డిజిటల్ పేమెంట్లు అందుబాటులోకి వచ్చిన తర్వాత చెల్లింపులు సులభతరం అయ్యాయి. నాకు చిల్లర చౌక బేరాల బెడత తప్పింది. నగదు చెల్లించాల్సిన అవసరం లేదు. వినియోగ దారుడికి మాకు ఈ విధానం సౌకర్యంగా ఉంది. క్యూఆర్ కోడ్ ఉపయోగించి చెల్లింపులు చేయడం తేలికైంది.

# రైలు కింద పడి ...యువకుడు ఆత్మహత్య



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 29)ః**

రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం పెద్దేముల్ మండలంలో చోటుచేసుకుంది.గ్రామస్థులు తెలపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ మండల రుక్మాపూర్ గ్రామానికి చెందిన కొత్తింటి లక్ష్మన్(27) ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండేవాడు.బుధవారం సాయంత్రం గ్రామ సమీపంలోని రైలు పట్టాల మీదకు వెళ్లి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో వారు బోరున విలపించారు.ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణం కావచ్చని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని విచారణ జరిపి శవాన్ని పోస్టుమార్డం నిమిత్తం తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# కాగ్న నదిలో కొట్టుకు పోతున్న వ్యక్తిని కాపాడిన వీర్ శెట్టిపల్లి గ్రామ యువకులు.....

- పాణాలకు తెగించి కాపాడిన హరీ, మాజీ ఉపసర్పంచ్ శ్రావణ్
- అభినందనలు తెలిపిన గ్రామస్తులు



నర్సింలును కాపాడిన యువకులు...



కాగ్న నదిలో కొట్టుకొచ్చిన వ్యక్తి నర్సిములు

తాండూరు రూరల్, మేజర్ న్యూస్( అక్టోబర్ 29 ) : తాండూర్ మండలం వీరిశెట్టి పల్లి వద్ద గల కాగ్నా నదిలో కొట్టుకపోతున్న ఓ వ్యక్తిని వీర్ శెట్టిపల్లి గ్రామానికి చెందిన చీమల హరి,గుడిసె శ్రావణ్ మాజీ ఉపసర్పంచ్ నదిలో కొట్టుకుపోతున్న వ్యక్తిని గమనించి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నదిలోకి దూకి కొట్టుకపోతున్న వ్యక్తిని కాపాడారు. ఒడ్డుకు చేర్చిన తర్వాత కొట్టుకుపోతున్న ఆ వ్యక్తిని వివరాల కోసం ఆరా తీయగా యాలాల మండలం అగనూరు గ్రామానికి చెందిన పెద్దింటి నర్సిములు తెలిపాడు. వెంటనే 108 కు సమాచారం ఇచ్చి వైద్యం నిమిత్తం తాండూర్ లోని జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రాణాలను లెక్క చేయకుండా వ్యక్తిని కాపాడిన యువకులను గ్రామస్తులు వీరిశెట్టిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బిడే నాగప్ప వారికి అభినందనలు తెలిపారు.

# కీసరగుట్ట ఆలయ అభివృద్ధి దిశగా పటిష్ఠ అడుగులు..!

- తామరకొలను వరకు రహదారి విస్తరణ
- గోపురాల వద్ద సీసీ రోడ్డు ప్రతిపాదన



కీసర, మేజర్ న్యూస్ (అక్టోబర్, 29):
శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం పరిసర ప్రాంతాల అభివృద్ధికి చర్యలు ప్రారంభమ య్యాయి. ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ, ఆలయ ఈవో కట్ట సుధాకర్ రెడ్డి కలిసి మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి కి రిప్రజెంటేషన్ అందజేశారు. ఈ రిప్రజెంటేషన్‌లో నందీశ్వరుడు దగ్గర నుంచి తామరకొలను వరకు రహదారి విస్తరణ పనులు చేపట్టాలని, అలాగే ఆలయ పశ్చిమ గోపురం మరియు తూర్పు గోపురం ప్రాంతాల్లో సీసీ రోడ్డు నిర్మించాలని వివరించారు. మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి వెంటనే స్పందించి రిప్రజెంటేషన్‌ను డి.ఈ. బాలమురళీకృష్ణకు పంపించారు. అనంతరం బాలమురళీకృష్ణ స్వయంగా ఆలయ పరిసర ప్రాంతాలను, నందీశ్వరుడు దగ్గర నుంచి తామరకొలను వరకు, పశ్చిమ మరియు తూర్పు గోపురాల ప్రాంతాలను పరిశీలించారు. తక్షణమే సాంకేతిక నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఆర్ఓ గంగన్న పాల్గొన్నారు.



# నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం




- జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర కళ
- రాజ బొల్లారం గ్రామంలో క్షేత్ర దినోత్సవం

**మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 29):**

ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజ బొల్లారం వార్డు కార్యాలయం పరిధిలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. వరి 'ఎం.టి.యు%-%1010' రకం విత్తనంపై రైతులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.

ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ మాట్లాడుతూ, మండలంలోని ఎంపిక చేసిన రైతులకు బ్రీడర్ సీడ్‌గా 'ఎం.టి.యు%-%1010' విత్తనాలను అందించామని తెలిపారు. క్షేత్ర దినోత్సవం సందర్భంగా రైతులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వ్యవసాయ శాస్త్రవేత్తలతో నేరుగా కలిపి, స్వయంగా విత్తనాలను తయారు చేసుకోవడం ఏ విధంగా అనేది సవివరంగా వివరించామని ఆమె పేర్కొన్నారు.

రైతులు స్వయంగా విత్తనాలను సిద్ధం చేసుకోవడం ద్వారా ఉత్పత్తి ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవచ్చని, తమ పంటలకు అవసరమైన విత్తనాలను స్వయంగా సిద్ధం చేసుకునే అలవాటు పెంపొందించుకోవాలని ఆమె సూచించారు. వీరు పండించిన విత్తనాలను తోటి రైతులతో పంచుకోవడం ద్వారా నాణ్యమైన విత్తన వినియోగం పెరుగుతుందని, విత్తనోత్పత్తిలో స్వయం సమృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ ఎలక్ట్రానిక్ మీడియా వింగ్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్, సైంటిస్ట్ డాక్టర్ సుధా, ఏడీఏ వెంకట్ రామ్ రెడ్డి, ఏవో మాధవ రెడ్డి, ఏఈఓ తేజస్విని, సుమిత తదితర అధికారులు పాల్గొన్నారు. శాస్త్రవేత్తలు రైతులకు విత్తనోత్పత్తి పద్ధతులు, భూసార పరీక్షలు, రోగనిరోధక రకాల ఎంపిక, అధిక దిగుబడులు అందించే సాంకేతికతలపై వివరాలు తెలియజేశారు.

రైతులు బిక్షపతి, లక్ష్మీనారాయణ, గుంటి రమేష్, లక్ష్మణ్, మల్లేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని శాస్త్రవేత్తలతో నేరుగా చర్చించారు. పంట పద్ధతులు, విత్తన సంరక్షణ, నిల్వ విధానాలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు పొందారు. రైతులు స్వయంగా విత్తనాలు సిద్ధం చేసుకోవాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

సూర్య
www.suryaa.com
10
గురువారం
30 అక్టోబర్

# ఉప్పొంగుతున్న జంట జలాశయాలు



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29)మొంథా తుఫాన్ ప్రభావం రంగారెడ్డి జిల్లా జంట జలాశయాలపై పడింది. మొంథా తుఫాన్ కారణంగా మంగళవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా. జంట జలాశయాల్లో నిండుకుండల మారాయి. భారీగా కురుస్తున్న వర్షాల తో జలమండలి అధికారులు ఎప్పటికప్పుడు నీటి ప్రవాహాన్ని గమనిస్తూ గేట్లను తెరిచి దిగువ ప్రాంతానికి నీటిని వదిలారు. బుధవారం ఉదయం హిమాయత్ సాగర్ జలాశయాన్ని 4 గేట్లు. గండిపేట్ జలాశయాన్ని 6 గేట్లు తెరిచారు. ఈ మేరకు అధికారులు మాట్లాడుతూ జంట జలాశయాల గేట్లు తెరిచి దిగువ ప్రాంతానికి నీటిని వదలడంతో మూసి ఈసీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని తెలిపారు.

# ముంథా తుఫాన్‌తో స్తంభించిన జనజీవనం

- పొంగిపొర్లుతున్న సుద్దపల్లి, అందుగుల, అన్నెబోయిన్‌పల్లి వాగులు – రాకపోకలు బంద్
- సుద్దపల్లి వాగువద్ద రాకపోకలు నిలిపివేస్తూ బారీకేడ్లు ఏర్పాటుచేసిన పోలీసులు
- అందుగుల వాగు నీటి ఉధృతికి ఇండ్లకు చేరుకోలేక ఇబ్బందుల్లో వాగు సమీపపొలాల రైతులు
- చంద్రాయన్‌పల్లి- విఠాయిపల్లి మధ్య వాగులో తాడు సహాయంతో గ్రామస్థుల రాకపోకలు



సుద్ధపల్లి వాగు వద్ద నీటి ఉధృతితో రాకపోకలు నిలిపివేసిన పోలీసులు



అందుగుల వాగులో నీటి ఉధృతి మూలంగా ఇండ్లకు చేరుకోలేక రైతుల ఇక్కట్లు



తాడు సహాయంతో వాగు దాటుతున్న విఠాయిపల్లి పాడిరైతులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29): ముంథా తుఫాన్ కారణంగా మాడ్గుల మండలంలో జనజీవనం పూర్తిగా స్థంభించిపోయింది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఎగువ నుండి వరదనీటి ప్రవాహంతో మండల పరిధిలోని సుద్ధపల్లి, అందుగుల, అన్నెబోయిన్‌పల్లి, నర్సంపల్లి గ్రామాల వాగులతో పాటు మండల పరిధిలోని చంద్రాయన్‌పల్లి గ్రామపంచాయతి పరిధిలోని విఠాయిపల్లి, కలకొండ గ్రామపంచాయతి పరిధిలోని శెనిగెలగుట్టతాండల మధ్య వాగులు, వంపుల్లో భారీగా వరదనీరు ప్రవహిస్తున్నది. దీంతో నల్లగొండ జిల్లా వింజమూరుగేట్ నుండి మాడ్గుల మండలం సుద్ధపల్లి మీదుగా మండలంలోని ఆశిరెడ్డిపల్లి, ఆర్కపల్లి, బ్రాహ్మణపల్లి, మాడ్గుల, అదే విధంగా ఆశిరెడ్డిపల్లి నుండి పల్లెతాండ, జర్పులతాండ, పల్గుతాండ, అందుగుల తదితర గ్రామాలు, తాండాలకు రాకపోకలు నిలిచిపోగా సుద్ధపల్లి వాగు వద్ద ప్రధాన రహదారిపై రాకపోకలను నిలిపివేస్తూ పోలీసులు బారికేడ్లు ఏర్పాటుచేశారు. అదే విధంగా అందుగుల వాగులో భారీ వరదనీటి ఉధృతికి గ్రామం నుండి వాగు అవతలివైపున ఉన్న పొలాల రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా అందుగుల నుండి చారగొండ మండలం సిరుసనగండ్ల, నల్లగొండ జిల్లా ఇదంపల్లి, మాడ్గుల మండలం గిరికొత్తపల్లి, ఇర్విన్ తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అదేవిధంగా కొత్తబ్రాహ్మణపల్లి నుండి అన్నెబోయిన్‌పల్లి గ్రామానికి అటునుండి సాగర్ హైవేకు చేరుకునే వాహనదారులు, ప్రయాణీకులు అన్నెబోయిన్‌పల్లి వాగులో వరదనీటి మూలంగా మాడ్గుల, నర్సాయపల్లి, కొల్కులపల్లి, నల్లగొండ జిల్లా కుర్మేడ్ మీదుగా స్వగ్రామానికి చేరుకుంటున్నారు. అదే విధంగా నర్సంపల్లి వాగులో నీటి ఉధృతికి నర్సంపల్లి, కూభ్యతాండ, చౌటకుంటతాండ, చెట్లగుట్టతాండ, పల్గుతాండల నుండి గిరికొత్తపల్లి, ఇర్విన్‌కు రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా వుండగా చంద్రాయన్‌పల్లి గ్రామపంచాయతి పరిధిలోని విఠాయిపల్లికి నేటికి సరైన రోడ్డు వసతి లేకపోగా ఇటీవల కురుస్తున్న వర్షాలకు గ్రామ రహదారి మధ్యలోని వాగులో నీటి ప్రవాహానికి గ్రామస్థులు, పాడిరైతులు తాడు సహాయంతో వాగును దాటుతున్నారు. కాగా అందుగుల, సుద్ధపల్లి, నర్సంపల్లి, అన్నెబోయిన్‌పల్లి గ్రామాల వాగులపై వంతెనలు నిర్మించాలని యేండ్ల కాలంగా ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు, నాయకులు పాలక ప్రభుత్వాలకు విన్నపాలు చేసినా కొన్నిచోట్ల ప్రతిపాధనలకే పరిమితమయ్యాయి తప్పా నేటికి ఒక్క వంతెన కూడ నిర్మాణానికి నోచుకోకపోవడంతో ప్రతియేటా వర్షాకాలంలో ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపి సుద్ధపల్లి, అందుగుల, నర్సంపల్లి, అన్నెబోయిన్‌పల్లి గ్రామాల వాగులపై వంతెనల నిర్మాణం చేపట్టేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఎడతెరిపిలేని వర్షంతో... పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు









కొందుర్గు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 29): మొంథా తుఫాన్ ప్రభావంతో కొందుర్గు మండలంలో గత రాత్రి నుంచి ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తుండడంతో మండంలోని వాగులు, వంకలు పొంగి పోర్లుతున్నాయి. మంగళవారం రాత్రి నుంచి బుధవారం మొత్తం ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుడడంతో ప్రజలంతా ఇండ్లకే పరిమితం అయ్యారు. మండల పరిధిలోని తంగళ్లపల్లి-వెంకిర్యాల మధ్యన ఉన్న వాగు పొంగి పొర్లుతుండడంతో, రాకపోకలు నిలిచిపోయాయి. తంగళ్లపల్లి-వెంకిర్యాల వాగు ఉదృతంగా ప్రవహిస్తుండడంతో, మండల పరిధిలోని వెంకిర్యాలతోపాటు ఆగిర్యాల, లక్ష్మీదేవిపల్లి గ్రామాలకు మండల కేంద్రమైన కొందుర్గు నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. కొందుర్గు నుంచి నవాబ్‌పేట మండల పరిధిలోని కొల్లూరు, చౌదూర్ గ్రామాలతో పాటు జిల్లేడ్-చౌదరిగూడ మండల పరిధిలోని కాస్లాబాద్, కాస్లాబాద్ తాండ, వెంకిర్యాల తాండాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కొందుర్గు నుంచి వెంకిర్యాల వెళ్లాలంటే దాదాపు 15 కిలోమీటర్ల దూరం తిరిగి పోవాల్సి వస్తుంది. కొందుర్గు నుంచి గంగన్నగూడ, జిల్లేడ్-చౌదరిగూడ మండల పరిధిలోని రావిర్యాల, ఎదిర, కాస్లాబాద్, కాస్లాబాద్‌తాండ, వెంకిర్యాల తాండల మీదుగా వెంకిర్యాలకు వెళ్లాల్సి ఉంటుంది. దీంతో అదనంగా దాదాపు 15 కిలో మీటర్లు తిరగాల్సి రావడం, దూర భారంతో పాటు ఆటో చార్జి 50 రూపాయలు అవుతుంది. మండల పరిధిలోని ఉమ్మెంత్యాల-లాలాపేట్ గ్రామాల మధ్య ఉన్న వాగు పొంగి పొర్లు తుండడంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే ఉత్తరాస్‌పల్లి-టేకులపల్లి గ్రామాల మధ్య ఉన్న వాగు, కొందుర్గు మండల కేంద్రం శివారులో, గంగన్నగూడ వెళ్లె దారిలో ఉన్న వాగు, తంగళ్లపల్లి-విశ్వనాథ్‌పూర్ గ్రామాల మధ్యన ఉన్న వాగులు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. వాగులు ఉదృతంగా ప్రవహిస్తుండడంతో, వాగులు దాటెందుకు ఆయా గ్రామాల ప్రజలు ప్రయత్నం చేయవద్దని అధికారులు సూచించారు. మండలంలో కురుస్తున్న వర్షాలకు వరి, పత్తి పంటకు నష్టం జరుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండల పరిధిలోని రాంచంద్రాపూర్‌లో తుఫాన్ వర్షానికి వరిపంట నేలకు వరిగి, గింజలు రాలిపోయాయి. కొందుర్గు మండలంలో పత్తి 7300 ఎకరాల్లో వేశారు. ప్రస్తుతం పత్తి విచ్చుకునే దశలో ఉండడంతో, తుఫాన్ ప్రభావంతో పత్తి రంగు మారే పరిస్థితి వస్తుందని, దీని వల్ల తేమ శాతం కూడా పెరిగే అవకాశం ఉందని, దీంతో మద్దతు ధర రాదని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పంటల నష్టం వివరాలు పూర్తి స్థాయిలో అందలేదని, గురువారం పూర్తి వివరాలను అందజేస్తామని వ్యవసాయాధికారులు తెలిపారు. కొందుర్గు మండలంలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు 66ఎంఎం వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.

## వ్యాసరచన పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థినికి బహుమతి



కందుకూరు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 29):వ్యాసరచన పోటీలలో తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని ద్వితీయ బహుమతి అందుకుంది.అవినీతి నిరోధకశాఖ,విజిలెన్స్ శాఖల వారోత్సవాల సందర్భంగా" అప్రమత్తత మనందరి ఉమ్మడి బాధ్యత" అనే అంశంపై శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.నేదునూరు మోడల్ కళాశాల సీఈసీ విద్యార్థిని ఝాన్సి ఉత్తమ ప్రతిభకనభర్చి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది.బైపీసీ విద్యార్థిని నవ్యశ్రీకి ప్రత్యేక బహుమతి సాధించింది. ఇట్టి బహుమతులను జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు అందించారు. ఉత్తమ ప్రతిభ కనభర్చి విద్యార్థులను ప్రిన్సిపల్ విష్ణుప్రియ, ఉపాధ్యాయులు అభినందించారు.

## వంతెన నిర్మాణానికి నిధుల మంజూరిపై హర్షం



కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29): కేశంపేట గ్రామ పరిధిలోని పాటిగడ్డ వాగుపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు కావడంపై మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లంకాల సురేష్‌రెడ్డి బుధవారం హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామి మేరకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు ఆయన పాటిగడ్డ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యాసంస్థలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేయాలి

**జేఏసీ ఆధ్వర్యంలో ఒంటి కాలిపై నిరసన**



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 29): విద్యాసంస్థల తరలింపును నిరసిస్తూ కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కొడంగల్‌కు మంజూరైన మెడికల్ కళాశాల, గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలించొద్దంటూ బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో వర్షాన్ని సైతం లెక్క చేయకుండా జేఏసీ నాయకులు ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. జేఏసీ కో కన్వీనర్ జీ.సురేశ్‌కుమార్, రమేశ్‌బాబు మాట్లాడుతూ మంజూరైన విద్యాసంస్థలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేయాలన్నారు. ఇతర ప్రాంతాలకు తరలింపుతో ఈ ప్రాంతం మరింత వెనకబాటుకు గురవుతుందన్నారు. విద్యాసంస్థల తరలింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు. అన్నీ రంగాల్లో వెనకబాటును ఎదుర్కొంటున్న కొడంగల్ ప్రాంతం విద్యాసంస్థల మంజూర్‌తో అభివృద్ధి చెందుతుందని భావించిన ప్రజలు ఇతర ప్రాంతాలకు తరలింపుతో నిరాశకు గురవుతున్నారన్నారు. విద్యాసంస్థలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేసేంత వరకు జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామన్నారు. నిరసనలో జేఏసీ నాయకులు రవినాయక్, భీమరాజు, మాసాని వెంకటయ్య, సూర్యనాయక్, శాంత్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిట్టిగిద్దలో నూతన బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక....





నవాబుపేట్ ,మేజర్ న్యూస్ (అక్టోబర్ 29): మండల పరిధిలోని చిట్టిగిద్ద గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతి కుమార్ తెలిపారు.గ్రామ కమిటీ అధ్యక్షులుగా బక్కని రామచందర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేవెళ్ల జయపాల్ రెడ్డి,అయ్యగాల నరేందర్, ప్రధాన కార్యదర్శిగా బ్యాగరీ అనంతయ్య, కార్యదర్శులుగా మర్మారి రమేష్, తరుణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా దాసరి సందీప్, అధికార ప్రతినిధిగా అయ్యగాల నవీన్ ,యువజన విభాగం అధ్యక్షుల దాసరి ప్రదీప్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా బక్కని శ్రీకాంత్, బిసి సెల్ అధ్యక్షులుగా ప్రశాంత్ , మైనారిటీ సెల్ అధ్యక్షులుగా ఆసిఫ్ తదితరులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నుకోబడిన నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ చిటిగిద్ద గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే విధంగా కార్యాచరణ ఉంటుందని ,ప్రతి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ఎండగాడుతూ గత బిఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకెళ్తామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చిటిగిద్ద గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసి మరియు జెడ్పిటిసి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి సిల్వరీ గోవర్ధన్ ,విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం మండల నాయకులు శేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మకుంట కట్ట సుందరీకరణకు ప్రణాళికలు...

● పోచమ్మకుంట కట్ట మహర్దశకు చర్యలు ● మాజీ డిప్యూటి మేయర్ కుర్రశివకుమార్ గౌడ్ ● మున్సిపల్ అధికారులతో కలిసి బ్యూటిఫికేషన్ కోసం పరిశీలన ● బ్యూటిఫికేషన్‌గా మారనున్న పోచమ్మకుంట రూపురేకలు




మేడిపల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని పోచమ్మకుంట కట్ట సుందరీకరణతో కట్టను అందంగా తీర్చిదిద్దుతామని నగర మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం ఈ మేరకు కుర్ర శివకుమార్ గౌడ్. మున్సిపల్ అదికారులతో కలిసి పోచమ్మకుంట కట్టను పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ.. ప్రజల సౌకర్యార్థం,పర్యావరణ పరిరక్షణ నగర సుందరీకరణలో భాగంగా చెరువులు అభివృద్ధితో పాటు చెరువు చుట్టుఉన్న పరిసరాలను అభివృద్ధి పరిచే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదికారులకు కుర్ర శివకుమార్ గౌడ్ పలు సూచనలు అందిస్తూ చెరువులను కాపాడుతూ.. అందంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సుమారు రూ.1కోటి 33 లక్షల హెచ్ఎండీఏ నిధులతో చెరువు కట్టు వెంబడి ఫుట్పాత్ నిర్మాణం, బ్యూటిఫికేషన్, కట్ట మరమత్తులు, మొక్కలు నాటడం గ్రీనరీ వంటి పలు అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సాయినాద్ గౌడ్, టౌన్ ప్లానింగ్ విభాగం అదికారులు,ఇరిగేషన్ అదికారులు, స్థానిక నాయకులు,వివిధ కాలనీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల నియోజకవర్గ ప్రజలు భారీ వర్షాల కారణంగా అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు.....

### చేవెళ్లే నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్



నవాబ్ పేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్29): బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను మొంథా తీరం దాటి ఉత్తర వాయువ్యం దిశగా తెలంగాణపై గురువారం ప్రభావం చూపనుందని చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ అన్నారు.భారీ వర్షం, ఈదురు గాలులు ఉన్నందున్న చేవెళ్ళ నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రెడ్ అలర్ట్ జారీ చేసిన జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు, బస్సులు, రైళ్లు రద్దు చేశారని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా సహాయక చర్యలకు సిద్ధంగా ఉందని చెప్పారు.అవసరమైతేనే బయటకు రావాలని లోతట్టు ప్రాంత ప్రజలకు కాంగ్రెస్ శ్రేణులు అందుబాటులో ఉండాలని కోరారు.విద్యుత్, మున్సిపల్, పోలీస్ సహా ఇతర విభాగాల అధికారులతో మాట్లాడి... మొంథా గండం గట్టెక్కే వరకు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని కోరారు.ఆంధ్రాకు వెళ్లే వారు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని తెలిపారు.రైతులు సైతం విద్యుత్ శాఖ అధికారుల సూచనలు పాటించాలని ఆయన తెలిపారు.

# కొత్త మున్సిపాలిటీలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు

● మూడు చింతల పల్లి, అలియాబాద్, ఎల్లంపేట మున్ని పాలిటీలకు రూ.45 కోట్లు ● ముఖ్యమంత్రి, మంత్రులు, నాయ కులకు ధన్యవాదాలు: కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈరడి వెంకటేష్



షామిర్ పేట,మేజర్ న్యూస్ (అక్టోబర్ 29):మేడ్చల్ నియోజకవర్గం లోని కొత్త మున్సిపాలిటీల అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని శామీర్పేట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈరడి వెంకటేష్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలోని మూడు చింతల పల్లి, అలియాబాద్, ఎల్లంపేట మున్సిపాలిటీలకు ఒక్కో మున్సిపాలిటీకి రూ.15 కోట్లు చొప్పున మొత్తం రూ.45 కోట్లు మంజూరు చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ నిధులతో మౌలిక వసతులు, రహదారులు, డ్రెయినేజీ, వీధి దీపాలు తదితర అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతాయని తెలిపారు. ప్రజల అంచనాలను నెరవేర్చేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్ఛార్జి మంత్రి శ్రీధర్ బాబు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ఛార్జి వజ్రేష్ యాదవ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మొంథా తుపాన్ నెపధ్యలో ప్రజలు అందరు అప్రమాత్తగా ఉండాలి....

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



నవాబుపేట, మేజర్ న్యూస్(అక్టోబర్ 29): చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు భారీ వర్షాల కారణంగా ప్రజలు అవసరమైతే తప్ప బయటికి రావద్దని చేవెళ్లే ఎమ్మెల్యే కాలే యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తుపాన్ కారణంగా భారీగా ఈదురుగాలులతో కూడిన తుపాన్ కాబట్టి దీనివల్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విద్యుత్ స్తంభాలకు,తీగలకు ప్రజలు,పిల్లలు దూరంగా ఉండాలని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు పిల్లలను బయటికి పోకుండా ఇంటిలోనే ఉండేటట్లు చూసుకోవాలని అని అన్నారు. వ్యవసాయ పొలాలకు వెళ్లేటప్పుడు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి. అదేవిధంగా మండలంలోని తాసిల్దార్ ఎంపీడీఓ గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి అవసరమైతే చర్యలు చేపట్టాలని భద్రత కల్పించాలని అని అన్నారు. అవసరమైతే ప్రజలు స్థానిక అధికారులకు లేక పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

## ఘనంగా ఏఎంసి డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29)**

కుల్కచర్ల మండల ఏఎంసీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతారం మాజీ సర్పంచ్ కృష్ణయ్య, పరిగి సోషల్ మీడియా కన్వీనర్ బీమ్ భాస్కర్, కుల్కచర్ల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, స్థానిక నాయకులు మొగులయ్య, బక్కని శ్రీనివాస్, కుల్కచర్ల యువ నాయకులు భాను ప్రకాష్, శ్రీను, శశి, జైపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలి: ఎంపీ ఈటెలకు వినతి



శామీర్ పేట,మేజర్ న్యూస్ (అక్టోబర్, 29): మేడ్చల్ జిల్లా, మూడు చింతల పల్లి మున్సిపాలిటీ పరిధిలోనిలక్ష్మాపూర్ గ్రామం నుండి శ్రీ రాములగుట్ట ఆలయం వరకు సీసీ రోడ్డు మరియు మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కేంద్రం నుండి లక్ష్మాపూర్ తండా వరకు రోడ్డు మరమ్మత్తుల కొరకు నిధులు మంజూరు చేసి, పనులు చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని బుధవారం బిజెపి నాయకులు ఈటెల రాజేందర్ ను ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, జిల్లా నాయకులు గూగుల్లోవత్ వెంకటేష్ నాయక్, ఎంసీ పల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు తప్పెట్ల నరేందర్ గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు సింగం విజయ, బిజెపి నాయకులు అరుణ్, రాకేష్, సుజిత్పల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్ట్‌లో ప్రయాణికుని వద్ద లైవ్ బుల్లెట్ - గుర్తించిన శంషాబాద్ ఎయిర్ పోర్ట్ సిఐఎస్ఎఫ్ అధికారులు

శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29) : శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో లైవ్ గుర్తించారు. బుల్లెట్ తోపాటు నిందితుని ఎయిర్ పోర్ట్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విశాల్ అనే ప్రయాణికుడు బుధవారం ఇండిగో (6ఈ-6709) విమానంలో కలకత్తా నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు వచ్చాడు అయితే తిరిగి బెంగుళూరు వెళ్లేందుకు మరో ఇండిగో (6ఈ-887) విమానానికి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో టికెట్ బుకింగ్ చేసుకుని బోర్డింగ్ వద్దకు వెళ్ళాడు. దీంతో సిఐఎస్ఎఫ్ సెక్యూరిటీ అధికారులు విశాల్ లగేజీ బ్యాగ్ ను తనిఖీ చేశారు. అయితే అందులో. 38 లైవ్ బుల్లెట్ ను సిఐఎస్ఎఫ్ అధికారులు గుర్తించారు. బుల్లెట్‌కు సంబంధించిన ఎలాంటి డాక్యుమెంట్లు విశాల్ వద్ద లేకపోవడం అతను పొంతనలేని సమాధానాలు చెపడంతో బుల్లెట్ తోపాటు అతని ఎయిర్ పోర్ట్ పోలీసులకు అప్పగించారు. ఎయిర్ పోర్ట్ పోలీసులు విశాల్ వద్ద లభించిన బుల్లెట్ ఎక్కడిది? బ్యాగ్ లోకి ఎలా వచ్చింది? అనే కోణంలో పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

# ముందస్తు జాగ్రత్త.. పశువులకు శ్రీరామ రక్ష

## జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ మధుసూధన్



పశులును పరిశీలిస్తున్న జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ మధుసూధన్

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29 ) : పశువుల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే శ్రీరామ రక్ష అని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ మధుసూధన్ అన్నారు. జిల్లాలోని పాడి పశువుల కేంద్రాలను ఆయన బుధవారం పరిశీలించారు. పశుపోషకులు, జీవాల పెంపకందారులు ఎప్పటికప్పుడు పశువైద్యుల సూచనలు, సలహాలతో ముందుకెళ్లాలని తెలిపారు. పశువులకు ఎత్తైన స్థలాల్లో కొట్టాలు ఏర్పాటు చేయాలని, వాన, చలి, ఎండ నుంచి రక్షించేలా వాటిని నిర్మించుకోవాలని సూచించారు. పశు కొట్టాలు నీరు నిల్వ లేకుండా శుభ్రంగా ఉండేలా చేసుకోవాలని తెలిపారు. తుపాన్ కారణంగా రెండు రోజులుగా కురుస్తున్నాయని, ఈ నేపథ్యంలో వాతావరణ మార్పులు, అపరిశుభ్రత వంటి అంశాల పట్ల మనుషులతో పాటు పశువులు పలు రకాల కాలానుగుణ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని, ఈ క్రమంలో పశుపోషకులు జీవాల ఆరోగ్య విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. భారీ వర్షం సమయంలో పశువులను సురక్షితంగా ఉంచేందుకు పాడి రైతులు గొర్రెలు, మేకల పెంపకం దారులు అనుసరించాల్సిన సూచనలు గురించి వివరించారు. పశువులను వరదకు గురికాకుండా సురక్షిత ప్రదేశాలకు తరలించాలని తెలిపారు. అత్యవసరమైనతే తప్ప బయటకు తీసుకు రావద్దన్నారు. చిన్న దూడలు, ముసలి పశువులు వర్షంలో బయటకు తీసుకురావద్దని సూచించారు. పశుగ్రాసాన్ని పొడి ప్రదేశాల్లో నిల్వ ఉంచుకోవాలని తెలిపారు. పశు పోషణలో భాగంగా పాడి రైతులు డ్రైనేజీ వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తడి పశుగ్రాసం వల్ల ఆహార వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. మురుగు నీరు, కాల్వలు, వాగులు, చెరువుల వద్ద పశువులను మేపడం చేయొద్దని, ఇలా చేయడం వల్ల జలగ వ్యాదులు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. విపత్కర పరిస్థితుల్లో పశువులకు కావాల్సిన మందులు, అత్యవసర వస్తువులు ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. పశువులకు ఇన్ఫెక్షన్లు, అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఉచితంగా ప్రభుత్వం నుంచి అందే మందులు వాడాలని సూచించారు.

# భారీవర్షాల పట్ల ప్రజలందరూ అప్రమతంగా ఉండాలి : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (అక్టోబర్ 29) :మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల దృశ్య ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళ వద్దని సూచించారు. జలపాతాలు, వాగులు, చెరువుల వద్దకు చిన్నారులను తీసుకెళ్ళ కుండ జాగ్రత్తలు పాటించాలని,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోఎలక్ట్రిక్ పోల్‌ల వద్ద వర్షపు నీరు నిల్వ ఉంటుందని దీనివల్ల షార్ట్ సర్క్యూట్ జరిగే ప్రమాదం ఉందన్నారు. వైర్లను తాకకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. పాత ఇండ్లల్లో నివసించే వారిపై జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఈ విషయమై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాల నీ, వాహనదారులు ఉప్పొంగుతున్న వాగులో వాహనాలను నడపవద్దని ,ముఖ్యంగా వ్యవసాయ పనుల్లో ఉండే రైతులు చెట్ల కింద, కరెంటు వైర్ల కింద ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలని ఆయన కోరారు.మీ అప్రమత్తమే మిమ్మల్ని కాపాడుతుందనీ చిన్నపాటి నిర్లక్ష్యం కూడా మీ ప్రాణాల మీదకు తెచ్చే అవకాశం లేకపోలేదనిఏ సమస్య ఉన్న వెంటనే 100కు సమాచారం ఇవ్వాలని లేకుంటే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఎమ్మెల్యే కోరారు.

# ధ్యానంతో హృదయం ఆనందమయం : ఎంపీడీవో కుసుమ మాధురి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29) ధ్యానంతో హృదయం ఆనందమయం అవుతుందని ఎంపీడీవో కుసుమ మాధురి అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం హార్ట్ ఫుల్ నెస్ శ్రీరామ మిషన్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీడీవో పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమానికి మునిసిపల్ కమిషనర్ శంకర్, ఎస్సై వెంకటేషులు హాజరయ్యారు, వారితో పాటు మండలంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా హార్ట్ ఫుల్ నెస్ శ్రీరామ చంద్ర మిషన్ సంస్థ సభ్యులు నాగరాజు, విజయ్, తులసి ,సంధ్యారాణి సత్యనారాయణ లు ఉద్యోగులకు ధ్యానంపై అవగాహన కల్పించడంతోపాటు విశ్రాంతి, ఆనందమయ జీవితం కోసం చేయాల్సిన మెలుకువలను వివరించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ఆనందమయ జీవనానికి ధ్యానం గొప్ప మార్గం అని మానవాళి సన్మార్గ పురోగమనానికి ,సమాజ శాంతి స్థాపనకు ధ్యాన కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. మానవతా విలువల పెంపు ,ఆరోగ్య సమాజ నిర్మాణానికి ధ్యానం గొప్ప మార్గం అని,ధ్యాన సాధన ద్వారా ఒత్తిళ్ళను అధిగమించవచ్చునని చెప్పారు. మందులతో నయం కాని ఎన్నో రుగ్మతలు ధ్యానం, యోగా ద్వారా నయమవుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు శ్రీనివాస్ రెడ్డి ,ఎంపీ ఓ వినోద్, ఏపీవో మాధవరెడ్డి ,ఏఈపిఆర్ అభిషేక్ ,హౌసింగ్ ఏఈ శాలిని, వైద్యాధికారులు, అంగన్వాడీ టీచర్లు, మహిళా గ్రూప్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది కుమార్, ప్రసన్న, ఝాన్సీ ,కవిత, పవన్, ప్రసాద్, దేవేందర్, జగన్, మల్లేష్, వినోద్, విజయ ,ఫీల్డ్ అసిస్టెంట్లు ,టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు చౌదరి గూడెం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండండి..!

**- చౌదరి గూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్:29): మంగళవారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి అని రాజు తెలిపారు. ఈ మొంత తుపాన్ ప్రభావం వల్ల లాల్ పహాడ్, తుం పల్లి, ఇంద్రా నగర్ గ్రామాలలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం కూడా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి అని ఆయన అన్నారు. ముఖ్యంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు కోరారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు, గ్రామాలలో నీ విద్యుత్ స్తంభాల ను తకవద్దని ఆయన తెలిపారు. అలాగే రోడ్డు మీద వెళ్లే వాహనదారులు కూడా అతి జాగ్రత్తలతో వాహనాలను నడపాలని ఆయన కోరారు. ఆయా గ్రామాల లో ఉన్న చెరువుల వద్దకు వెళ్లవద్దని, అలుగులవద్ద నీటి ప్రవాహం చూస్తేనే కళ్ళు తిరుగుతున్నాయి అని ఆయన అన్నారు. ఏదిఏమైనా మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ తుపాన్ ప్రభావం తగ్గేవరకు ఎవ్వరు వెళ్లవద్దని అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

# శంషాబాద్‌లో రాందాస్ అనే వ్యక్తి అదృశ్యం

**రాందాస్‌కు మతిస్థిమితం సరిగా లేదని పోలీసులకు భార్య ఫిర్యాదు**

శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29) : శంషాబాద్ లో కొన్ని రోజుల నుండి రాందాస్ అనే వ్యక్తి అదృశ్యం అయ్యారు. గత కొన్ని రోజులుగా తన భర్త అనారోగ్యం కారణంగా ఇంట్లోనే ఉంటున్నాడని తన భర్తను చూసుకోవడానికి తాను సైతం ఇంట్లోనే ఉంటున్నానని అయితే భర్త కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసిన భార్య. స్థానిక ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గత మంగళ వారం 28 తారీకున ఉదయం 11 గంటల నుండి తన భర్త రాందాస్ (45) కనిపించడం లేదని భార్య రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, భర్త రాందాస్ నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్యం కారణంగా బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉంటున్నాడని తాను సైతం తన భర్తను చూసుకోవడానికి ఇంట్లోనే ఉంటుందని, రాందాస్ గత సంవత్సరం నుండి మతిస్థిమితం సరిగా ఉండకపోవడంతో ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామని, అయితే గత 28 తారీకున ఉదయం నుండి భర్త కనిపించడం లేదని ఇదివరకే నాలుగు సార్లు తాను తప్పిపోవడంతో వెతికి ఇంటికి తీసుకురావడం జరిగిందని ఫిర్యాదురాలు రమాదేవి పోలీసులకు తెలిపింది. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడం తో ఇట్టి ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# ఉధృతంగా పారుతున్న గుబ్బంపల్లి వాగు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్:29): మంగళవారం నాడు రాత్రి కురిసిన మొంథ తుపాన్ ప్రభావం వల్ల లాల్ పహా డు, తుం పల్లి గ్రామాల మీద మంగళవారం నాడు రాత్రి కురిసిన భారీ వర్షానికి గుబ్బం పల్లి వాగు ఎన్నడూ లేనంతగా బుధవారం ఉదయం రాకపోకలు ఆగిపోయాయి అని గుబ్బం పల్లి గ్రామ మాజీ సర్పంచ్ గూడూరు పెద్ద రాంరెడ్డి తెలిపారు. గ్రామములో నిన్న మొన్న కురిసిన భారీ వర్షాలకు రెండు మూడు ఇండ్లు కులిపోయాయని మాజీ సర్పంచ్ రాంరెడ్డి తెలిపారు. ఇప్పటికైనా శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉండకూడదని ఆయన తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్లవద్దని అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. గుబ్బం పల్లి నుండి చౌదరి గూడెం వెళ్లకుండా జాగ్రత్త పడాలి అని ఆయన అన్నారు. చుట్టు ముట్టి గ్రామాలకు కూడా వద్దని గ్రామ మాజీ ఎం పి టి సి పులి మద్ది గోపాల్ తెలిపారు. మన ఊర చెరువు కట్ట నుండి అలుగు ఉధృతంగా పారుతున్న దని అక్కడ పొలాలకు వెళ్లే రైతులు కూడా జాగ్రత్త వహించాలి అని ఆయన అన్నారు. అక్కడ వాగుదగ్గర స్థానిక ఎస్ ఐ. విజయ్ పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేశారు అని ఆయన అన్నారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ రాజునాయక్



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29):యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన పేద కుటుంబం అయిన అవనీల ధనమ్మ, ముత్యాలు దంపతుల రెండవ కుమార్తె వివాహానికి బుధవారం రోజు గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్ 20,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నిరుపేద ఆడబిడ్డలకు వి ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. గ్రామంలోని నిరుపేదలకు ఏ ఆపద వచ్చిన సహాయం చేయడంలో ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పగిల్ల శ్రీనివాస్, కొండాపురం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారిన తుర్కయంజాల్ మున్సిపాలిటీ

**-తుర్కయంజాల్ మున్సిపాలిటీలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు -అధికారుల నీడలోనే అనుమతులకు విరుద్ధంగా భారీగా అక్రమ నిర్మాణాలు**

**-టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ శూన్యం, ఫైలకే పరిమితమైన అధికారుల విధి నిర్వహణ**



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( అక్టోబర్ 29) :తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా వెలుస్తున్నాయి.మున్సిపాలిటీలో అనుమతులు లేని నిర్మాణాలు పదుల సంఖ్యలో దర్శనమిస్తున్న అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు.హైదరాబాద్ నగరానికి తుర్కయంజాల్ మున్సిపాలిటీ కూత వేటు దూరంలో ఉండడంతో కొందరు వ్యక్తులు అనుమతులకు మించి భారీ స్థాయిలో అక్రమంగా నిర్మాణాలను నిర్మించి లక్షల రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారు.మున్సిపల్, హెచ్ఎండిఏ టౌన్ ప్లానింగ్ అధికారులు ఫైలకు మాత్రమే పరిమితమై అక్రమ నిర్మాణలపై పర్యవేక్షణలో పూర్తిగా విఫలమయ్యారు.మున్సిపాలిటీ పరిధిలోని పాటిగూడ తిరుమల వెంచర్, మునగనూరులోని టెలిఫోన్ కాలనీ, మునగనూరు కెనర్ బ్యాంక్ సమీపంలో జరుగుతున్న భవన నిర్మాణాలకు 2 అంతస్థులకు మాత్రమే అనుమతులు తీసుకుని అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్థులు వేస్తున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేమిటని అధికారులపై స్థానికులు మండిపడుతున్నారు.కాసులకు కక్కుర్తి పడి అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన భవన నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలేదని అధికారులపై స్థానికంగా పలు విమర్శలు వెల్లువెత్తున్నాయి.అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు అందిన చర్యలు తీసుకోవడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు విఫలమయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు.టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్రమాలపై ఉన్నతాధికారులకు తప్పుడు నివేదిక ఇవ్వడంతోనే అక్రమాలు సక్రమాలుగా నిలుస్తున్నాయని అధికారులపై స్థానికుల్లో పెద్ద ఎత్తున గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా ఉన్నాతాధికారులు స్పందించి తక్షణమే అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని స్థానికులు కోరుతున్నారు.






# అక్షర శిల్పిబ్నింరచించిన పుస్తకాలవిష్కరణ



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 29 : బహుముఖ ప్రజ్ఞాశాలి, అక్షరశిల్పి బ్నిం అని ప్రముఖ సినీగేయ రచయిత రామ జోగయ్యశాస్త్రి కొనియాడారు. ప్రముఖ రచయిత, కార్టూనిస్ట్ బ్నిం పుట్టిన రోజు సందర్భంగా ఆయన రచించిన అనగనగా బ్నిం కథలు, సెల్ఫీ రామాయణం పుస్తకాల ఆవిష్కరణ సభ అక్షజ్ఞ పబ్లికేషన్స్ నిర్వహణలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రముఖ సినీ గేయ రచయిత రామ జోగయ్యశాస్త్రి, సినీదర్శకుడు ఆదిత్య, వైద్యుడు డా. శిష్టా చంద్రశేఖర్, పింగళి వెంకటేశ్వరరావు, సింగం లక్ష్మీనారాయణ, సీనియర్ సంపాదకుడు వల్లీశ్వర్, శ్రీదేవి తదితరులు పాల్గొని బ్నిం రచించిన అనగనగా బ్నిం కథలు, సెల్ఫీ రామాయణం పుస్తకాలతో పాటు అమ్మ మనస్సు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్నిం రచించిన పుస్తకాలు సమాజానికి ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని రచనలు చేయాలని ఆకాంక్షించారు. సభకు అక్షజ్ఞ వెంకట్ స్వా గతం పలికారు. అనంతరం అనగనగా పుస్తకాన్ని బ్నిం కుటుంబసభ్యులకు అంకితమి చ్చారు. సభకు ముందు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# చెరువులు.. నిండు కుండలు

▸▸ అలుగు పారుతున్న చెరువులు ▸▸ హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు





మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29) : మండలంలోని ఏ చెరువు చూసినా జలకళ సంతరించుకుంది. ఈ సారి రుతు పవనాలు ఆలస్యంగా రావడంతో చెరువులు, కుంటలు నిండుతాయో? లేదో అనే సందేహం నెలకొంది. గతేడాది జులైలో మంచి వర్షాలు పడడంతో రైతులు సాగుకు ఇబ్బంది పడలేదు. కానీ, ఈ ఏడాది ఆగస్టు 13 వరకు సరైన వర్షాలే పడలేదు. ఆ తర్వాత విస్తారంగా వర్షాలు పడ్డాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి మండలంలోని ఆయా గ్రామాలలోని చెరువులన్ని నిండుకుండలా మారాయి. మరికొన్ని చెరువులు అలుగులు పారుతున్నాయి. ప్రధానంగా నోముల గ్రామంలోని ఊర చెరువు అలుగు పారడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యువకులు హర్షం వ్యక్తం చేస్తూ గంగమ్మకు పూజలు నిర్వహించారు.

## జూబ్లీహిల్స్ లో 'బీఆర్ఎస్' ను గెలిపించండి : మోనార్ భాగ్యానంద్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపి నాథ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత మోనార్ భాగ్యానంద్ రావు కోరారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఆయన మౌలాలి డివిజన్ కు చెందిన నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. జూబ్లీ హిల్స్ నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారం చేశారు. తమకు కేటాయిం చిన బూత్ లలో ఇంటిఇంటికీ వెళ్లి ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ను భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గౌలీకర్ దినేష్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకావిష్కరణ!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : పేపర్ బాయ్ టు ఎడిటర్‌లి గా ఎదిగిన వినయ కుమార్ జీవిత చరిత్ర ను సుందరయ్య కళా నిలయం లో ఆవిష్కరించారు పుస్తకావిష్కర్త హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాదారాణి మాట్లాడుతూ పాత్రికేయ వృత్తికి నిఘంటువుగా భాసిల్లిన మహొన్నతుడని అన్నారు మీడియా చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డిఅల్లం నారాయణ (పూర్వ మీడియా చైర్మన్)మాజీ సమాచార హక్కు కమీషనర్ మాడభూషి శ్రీధర్ సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కంబాలపల్లి కృష్ణ, పెద్ద అమ్మాయి ఉజ్వల వేదిక పై ఆహ్వానించారు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి

# టీటీడీలో కార్తీకమాస ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషద్ హైదరాబాద్ ఆధ్వర్యంలో కార్తీకమాసం పురస్కరించుకొని కార్తీకమాసవిశిష్టత, కార్తీకపురాణం లోని అంశాల పై ప్రవచనాలు సప్తాహం నేటి నుండి నవంబర్ 5 , కార్తీక పౌర్ణమి వరకు నిర్వహించడం జరుగుతుంది. హైదరాబాద్ జిల్లా లో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం వివేకనగర్, చిక్కడుపల్లి, హైదరాబాద్ నందు, రంగారెడ్డి జిల్లా శ్రీ శివ మార్కండేయ దేవాలయం, ఎన్జీవో కాలనీ, వనస్థలిపురం నందు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం, కుత్బుల్లాపూర్ నందు, వికారాబాద్ జిల్లా శ్రీ మారుతీ మందిర్, శివారెడ్డి పేట, వికారాబాద్ నందు నిర్వహించడం జరుగును.పవిత్రమైన




కార్తీకమాసం జరిగే కార్యక్రమాలలో అందరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు.